జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 8 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### పేద విద్యార్థికి వైద్య విద్య..

# ఇదే కూటమి సర్కార్ లక్ష్యం

- మంత్రి సత్యకుమార్
- కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదు
- గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారు
- పాడేరులో మెడికల్ కళాశాలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా చేయకపోతే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తి చేశాం
- గత వైసీపీ ప్రభుత్వం పాపాలు తమకు శాపాలుగా మారాయి




విశాఖపట్నం,

గత ప్రభుత్వం అసమర్ధ పాలన వలన మెడికల్ కళాశాలలకు ఈ దుస్థితి వచ్చిందని మంత్రి సత్య కుమార్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పార్వతీపురం జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేస్తే గత ఐదేళ్లలో కనీసం భూసేకరణ కూడా చేయలేదని.. హాస్పిటల్ నిర్మాణానికి టెండర్లు కూడా పిలవలేదని మండిపడ్డారు. గత ఐదేళ్లలో మెడికల్ కళాశాలల నిర్మాణం కోసం పట్టించుకోలేని వైసీపీ నాయకులు ఇప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. పాడేరులో మెడికల్ - మిగతా3లో



### దివాళికి ముందే

# పీఎం కిసాన్

- చివరిసారిగా 20వ విడత నిధులు.. ఆగస్ట్ 2న ప్రధాని నరేంద్ర మోదీ వారణాసి వేదికగా విడుదల
- ఇక 21వ విడత నిధులు నవంబర్- డిసెంబర్‌లో రావాల్సింది ఈసారి మాత్రం చాలా ముందుగానే రైతుల అకౌంట్లలో పడనున్నట్లు వార్తలు
- దీపావళి పండక్కి ముందే రైతులకు శుభవార్త అందించాలని కేంద్రం యోచిస్తున్నట్లు తెలుస్తోంది
- ఇటీవల భారీ వర్షాలు, వరదల ధాటికి ప్రభావితమైన పంజాబ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లోని సుమారు 27 లక్షల మంది రైతులకు 21వ విడత డబ్బులు ముందే అకౌంట్లో పడ్డాయి.

### మూడు పార్టీలనూ "లోకల్"

# ముంచేస్తుందా?

- స్థానిక సంస్థల ఎన్నికలకు పెద్దగా సమయం లేదు
- మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది.
- పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు విడతల వారీగా ఎన్నికలు జరగడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమయింది.
- 2026 జనవరి లేదా మార్చి నెలల్లోనే ఈ ఎన్నికలు ఉండే అవకాశముంది
- ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న నేతల మధ్య విభేదాలు ఎన్నికల ఫలితాలను ఏ రకమైన ప్రభావానికి గురి చేస్తాయోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది
- పైస్థాయిలో అగ్రనేతలు కలిసికట్టుగా ఉన్నా... కిందిస్థాయి నాయకల మధ్య సఖ్యత లేదు



విజయవాడ

ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలకు పెద్దగా సమయం లేదు. మరో మూడు నెలల్లో ఎన్నికలు జరగాల్సి ఉంది. పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు విడతల వారీగా ఎన్నికలు జరగడానికి రాష్ట్ర ఎన్నికల కమిషన్ సిద్ధమయింది. 2026 జనవరి లేదా మార్చి నెలల్లోనే ఈ ఎన్నికలు ఉండే అవకాశముంది. సాధారణంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీకి అడ్వాంటేజీ ఉంటుంది. అంగబలం, అర్థబలం సమృద్ధిగా ఉండటంతో పాటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ తమ ప్రాంతంలో కూడా గెలిస్తే మేలు జరుగుతుందని ప్రజలు సహజంగా భావిస్తారు. అందుకే లోకల్ బాడీ ఎన్నికల్లో ఎక్కువగా అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు వస్తూ ఉంటాయి.. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో ఉన్న నేతల మధ్య విభేదాలు ఎన్నికల ఫలితాలను ఏ రకమైన ప్రభావానికి గురి చేస్తాయోనన్న ఆందోళన అందరిలోనూ ఉంది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, - మిగతా3లో

### ప్రజల జీవితాలతో

# చెలగాటం



- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపుగా రెండేళ్లు కావొస్తోంది
- ఈ ప్రభుత్వం పట్ల ప్రజలకు భ్రమలు తొలగిపోయాయి
- "ఈ ప్రభుత్వం కళ్లార్పకుండా అబద్ధాలు చెప్తోంది
- జంకు లేకుండా ప్రజలకు వెన్నుపోటు పొడుస్తోంది
- వ్యవస్థలన్నీ నిర్వీర్యం, అరాచకం, అవినీతి కనిపిస్తున్నాయి
- సీఎం చంద్రబాబుకు పాలనపై ధ్యాస లేదు. పూర్తిగా పాలన గాడితప్పింది

తాడేపల్లి

చంద్రబాబు ప్రభుత్వం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, జిల్లాల అధ్యక్షులు, పార్లమెంటు పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపుగా రెండేళ్లు కావొస్తోందని.. - మిగతా3లో



### మీరు సగం..

# మేము సగం

- విజయానికి ఇది ఒప్పందం!
- ఎక్కువతక్కువలు లేకుండా భాజపా, జేడీయూ సమానంగా సీట్లు తీసుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.
- మొత్తం 243 స్థానాల్లో ఎన్డీయేలోని ఇతరపక్షాలకు కేటాయించగా మిగిలిన సీట్లను చెరిసగం పంచుకోవాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

### కల్తీ మద్యం నిందితుల్లో

# ఎంతటివారున్నా వదిలిపెట్టం

- మంత్రి కొల్లు రవీంద్ర
- రాష్ట్రంలో మద్యం మాఫియా తయారు చేసింది జగన్ కాదా?
- దక్షిణాఫ్రికాలో వైకాపా పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా?
- జగన్ సోదరుడు అవినాష్‌కు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి లేవా?



మచిలీపట్నం

కల్తీ మద్యం నిందితుల్లో ఎంతటివారున్నా వదిలిపెట్టబోమని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. " రాష్ట్రంలో మద్యం మాఫియా తయారు చేసింది జగన్ కాదా? దక్షిణాఫ్రికాలో వైకాపా పెద్దలకు మద్యం వ్యాపారాలు లేవా? జగన్ సోదరుడు అవినాష్‌కు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి లేవా? రాష్ట్రంలో కల్తీ మద్యం వెనుక ఉన్న మూలాలు అన్నింటినీ బయటకు తీస్తున్నాం. ఎంతటి వాళ్లు ఉన్నా విడిచిపెట్టం, అవసరమైతే పీడీ - మిగతా3లో



### ఐరాసలో పాక్ దురాగతలను

# ఎండగట్టిన భారత్

- ఆపరేషన్ సెర్చ్‌లైట్ సమయంలో పాకిస్తాన్ సైన్యం.. 4 లక్షల మంది మహిళలపై సామూహిక అత్యాచారాలు, సామూహిక నరమేధానికి పాల్పడింది
- 1971లో పాకిస్తాన్ చేసిన దురాగతాలను బయటపెట్టింది.
- జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఇప్పటికైనా ఆపాలని హితవు



# బీహార్‌లో కొత్త పొత్తు?

- చిరాగ్, పీకే జట్టు కడుతారా..?
- లోక్ జనశక్తి పార్టీ, జన్ సూరజ్ పార్టీ కూటమి కట్టనున్నట్లు ప్రచారం
- ఎన్డీఏ కూటమిలో ఉన్న పాశ్వాన్‌కు కూటమిలోని ఇతర పార్టీలైన బీజేపీ జేడీయూ తో సీట్ల షేరింగ్‌లో లెక్క కుదరడం లేదు.
- మిగతా 43 స్థానాలను ఎల్‌జేపీ సహా చిన్నచిన్న పార్టీలకు ఇవ్వాలని ఆలోచిస్తున్నాయి.




# రూ.24,634 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం

- నాలుగు మల్టీ-ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం
- మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఛత్తీస్‌గఢ్‌లోని 18 జిల్లాలను అనుసంధానం చేసే ఈ నాలుగు ప్రాజెక్టులు ప్రస్తుత భారతీయ రైల్వే నెట్‌వర్క్‌ను సుమారు 894 కి.మీ. మేరకు విస్తరించనున్నాయి.

# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబరు 07 వెల్దుర్తి లో పాత బస్టాండ్ లో ఆది కవి, రామాయణ కర్త వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి విగ్రహం దగ్గర మండల వాల్మీకి సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి మహర్షి విగ్రహానికి అధ్యక్షుడు గోపీనాథ్ నాయుడు ఆద్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు పూజలు వెల్దుర్తి మండలం వివిధ గ్రామాల నుండి వచ్చిన వాల్మీకులు నిర్వహించారు. వాల్మీకి మహర్షికి జై జై ద్వనాలు చేశారు. ఈ సందర్భంగా వాల్మీకి సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు గోపీనాథ్ నాయుడు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి భారత దేశ సాంస్కృతి సాంప్రదాయాలకు పట్టు కొమ్మలాంటి వాడని రామాయణం లాంటి మహోన్నత మహిమాన్వితమైన గ్రంథ రచన చేసి ప్రపంచ మానవాళికి మానవత్వము ప్రేమ, ఆప్యాయతల శక్తి వంతమైన ఆనందాన్ని, జీవన మాధుర్యాన్ని, వ్యక్తి గత క్రమశిక్షణ వలన కలిగే మహోపకారాలను బోధించిన మహాకవి అని తెలిపారు. ఇహ పరాలను ప్రసాదించే అత్యంత శక్తివంతమైన రామ నామాన్ని అందించారని రామ నామ మంత్ర జపంతో ఎందరెందరో మహోన్నతులు తరించారని తెలిపాడు . భారత దేశవ్యాప్తంగా వాల్మీకులు ఎస్సీ ఎస్టీ జాబితాలో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ లో కూడా కొన్ని జిల్లాలలో ఎస్టీలుగా కొనసాగుతున్నారని కొందరు నేతలు స్వార్థపూరితంగా చేసిన కుట్రల వల్ల ఆంధ్రప్రదేశ్లోని తెలంగాణలోని కొన్ని జిల్లాలలో వాల్మీకులు ఎస్టీ జాబితా నుండి తొలగించబడ్డారని జరిగిన



అన్యాయాన్ని దశాబ్దాలుగా పాలకుల దృష్టికి తీసుకు వస్తున్న స్పందించడం లేదని ఇప్పటికైనా పరిపాలకులు వాల్మీకులను ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని దశాబ్దాలుగా కొనసాగుతున్న పోరాటాన్ని రాబోయే వాల్మీకి జయంతి లోపైన నరేంద్ర మోడీ మరియు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కోరారు. కులవృత్తి లేని వాల్మీకులు రైతులు రైతు కూలీలుగా అనేక కష్టాలు అనుభవిస్తూ ఆర్థికంగా సామాజికంగా ఎంతో వెనుకబాటు గురయిపోయారని అందువలన వాల్మీకులను వెంటనే ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని కోరారు. వాల్మీకి నేత రామచంద్ర నాయుడు మాట్లాడుతూ అన్ని పార్టీలు తమ మేనిఫెస్టోలలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఎలక్షన్లలో వాల్మీకి ఓట్లతో గద్దెనెక్కి ఏరు దాటిన తర్వాత తెప్పను తగిలేసిన తీరుగా వాల్మీకులకు మోసం చేస్తున్నారని ఇక మోసపోవడానికి సిద్ధంగా లేమని రాబోయే వాల్మీకి జయంతి లోపల ఎస్టీలుగా ప్రకటించకపోతే తీవ్రమైన



ఉద్యమాన్ని చేయాల్సి వస్తుందని తెలిపారు. వాల్మీకి నేత బోయపాటి శ్రీను మాట్లాడుతూ తన చిన్నప్పటినుండి వాల్మీకి ఉద్యమాలలో పనిచేస్తున్నానని దశాబ్దాల నుండి కూడా వాల్మీకులకు అన్యాయమే జరుగుతుందని ఎస్టీ జాబితాలో పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సేవ సంఘం నాయకులు గోపీనాథ్ నాయుడు, రామచంద్ర నాయుడు, పూల రాముడు, బోయపాటి శ్రీను,వాల్మీకి ప్రతాప్, హరికృష్ణ , వెంకట్ నాయుడు, నాగన్న, సుధాకర్ నాయుడు, బ్యాంకు హరి, బోయ చిరు (వెంకట నర్సునాయుడు) బీ.సి. రామకృష్ణ, బోయ అనిల్, చందు,బాబు, ప్రసాద్,హరిసింహా నాయుడు, టీ స్టాల్ వెంకటేష్, జగన్ నాయుడు, అఖిల్, అంజు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# సీజేఐ పై దాడి వ్యక్తిపై దాడి కాదు రాజ్యాంగ యంత్రంపై దాడి

కెవిపిఎస్, సిఐటియు ఆధ్వర్యంలో దాడికి నిరసనగా ధర్నా

(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబరు 07కర్నూలు . పాలకుల చేతగాని తనమే ప్రజాస్వామ్య అపహస్యానికి కారణమని కెవిపిఎస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి ఆనంద్ బాబు, ఎండి అంజిబాబు విమర్శించారు. మంగళవారం కెవిపిఎస్ సిఐటియు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భారత ప్రధాన న్యాయమూర్తి పై అవమాన కరమైన దాడికి నిరసనగా కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. కెవిపిఎస్ నగర కార్యదర్శి ఎం భాస్కర్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపిఎస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శులు ఎండి ఆనంద్ బాబు, ఎండి అంజిబాబు, సిఐటియు ఓల్డ్ సిటీ, న్యూ సిటీ కార్యదర్శులు ఎం విజయ్, ఆర్ నరసింహులు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు దేశంలో మతం పేరుతో ఉన్మాదం పెరిగి పోతోందని వారు విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అమలు చేయాల్సినటువంటి పాలకులే నవ్విపోదురు కాక నాకేటి సిగ్గు అన్న చందంగా సనాతనం సనాతనం అంటూ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారన్నారు. ఉత్తరప్రదేశ్ లోని ఖజరహో ప్రాంతంలో ఉన్న శిల్పం కిందపడిందంటూ వచ్చిన కేసులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతుండ గానే షూ తో విసరడం అన్నది రాజ్యాంగ యంత్రం పై జరిగిన దాడిగా వారు అభివర్ణించారు. చనిపోయిన భర్తతో పాటు భార్యను అంట పెట్టడం ఆనాటి సనాతనమని, సముద్రాన్ని దాటకపోవడం ఆనాటి సనాతనమని, గోసి పెట్టుకుని బతకడం ఆనాటి సనాతనమని మరి వాటిని కొనసాగిస్తున్నారా లేక సంస్కరించుకున్నారా అని వారు ఎద్దేవా చేశారు. మతాల్ని ఆచారాన్ని ఎవరు సంస్కరించాల్సిన అవసరం లేదని, వాటిని ఎవరు బజారుకేయకుండా ఉంటే చాలన్నారు. సనాతన రక్షకులుగా మీదేసుకొని తిరుగుతున్న రాష్ట్ర పాలకులు దేశ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండిస్తారా లేక వ్యతిరేకిస్తారా తేల్చాలన్నారు. నాటి మనువాదం దళితులను అంటరాని వాళ్ళుగా చూపి చదువుకు, ఆస్తికి, అవకాశాలకు దూరంగా ఉంచిందని, నేడు భారత ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి దళితులు ఏ స్థాయిలో ఉన్న దాడులు దౌర్జన్యాలు చేస్తామన్న దానికి సంకేతమాని




వారు విమర్శించారు. నూటికి 70 శాతం గా ఉన్న దళిత గిరిజన బడుగు బలహీన వర్గాలు, మైనారిటీలు మహిళలు ఐక్యంగా ఇలాంటి ఉన్మాదపు చేష్టలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ధర్నా కార్యక్రమంలో సిఐటియు న్యూ సిటీ, ఓల్డ్ సిటీ అధ్యక్షులు వై నగేష్, అబ్దుల్ దేశాయ్, కెవిపిఎస్ న్యూ సిటీ, ఓల్డ్ సిటీ అధ్యక్షులు ఏసురాజు, రమణ, నాయకులు సుధాకరప్ప, సాయిబాబా, ప్రభాకర్, రామాంజనేయులు, కుమార్, హుస్సేనయ్య తదితరులు పాల్గొన్నారు.

# నగర అభివృద్దే మా పథం



**రూ.4.33 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన**
**దశాబ్దాల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం**
**నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు చర్యలు**





(ప్రజాజ్యోతి న్యూస్) అక్టోబర్ 7 కర్నూలు నగర ప్రగతే తమ పథమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం నగరంలోని వివిధ వార్డుల్లో రూ.4.33 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ కాలనీలో సీసీ రోడ్లు, 13వ వార్డులో బసవా సర్కిల్ వద్ద సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులు, 8వ వార్డులో పెద్దపదకాన మైదానం వద్ద మహిళల కమ్యూనిటీ టాయిలెట్, మోతియా హైస్కూల్ వెనుకభాగంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 17వ వార్డు జోహరాపురంలో సీసీ రోడ్ల నిర్మాణం, 18వ వార్డులో పబ్లిక్ టాయిలెట్ పునర్నిర్మాణం, 24, 25వ వార్డులకు సంబంధించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ పునరుద్ధరణతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో డివైడర్లకు పెయింటింగ్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దశాబ్దాలుగా ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ నిజాయితీగా, కఠినంగా పనిచేస్తున్నారని, దీన్ని ఓర్వలేక కొందరు పనిగట్టుకుని పత్రికల్లో వార్తలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, బాగా పనిచేస్తే ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటు న్నామని, ఎగ్జామినేషన్ గ్రౌండ్‌ను పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. పట్టాల పంపిణీలో అనేక నిబంధనలు సడలించి, వేలాది కుటుంబాలకు ప్రయోజనం కలిగించామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులకు కూడా బిల్లులు కూడా చెల్లించామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిల సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపి హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి విష్ణుమూర్తి, కార్పొరేటర్లు కైప పద్మలత రెడ్డి, కురబ పరమేష్, జె. రమణమ్మ, డిఈఈ గంగాధర్, క్రిష్ణలత, ఏఈ రాంమోహన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం

(ప్రజాజ్యోతి న్యూస్) కల్లురు అక్టోబర్ 7 ఘనంగా అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం కర్నూలు జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏ క్యాంపు నందు గల హార్టికల్చర్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన వయో వృద్ధుల దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన పాణ్య%శీ% ఎమ్మెల్యే, అసెంబ్లీ కమిటీ ఛైర్‌పర్సన్ గౌరు చరిత రెడ్డి . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మ , అసిస్టెంట్ డైరెక్టర్ ఫాతిమా సిల్వర్ జూబ్లీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ నాగరాజు ,మరియు వయో వృద్ధులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు...!





నెల్లూరు అక్టోబర్ 07(ప్రజాజ్యోతి న్యూస్) నెల్లూరు కలెక్టరేట్లో గల తిక్కన భవనం నందు వాల్మీకి జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మి మరియు జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు గార్ల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ జెడ్పీ మాజీ చైర్మన్ పి చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ వాల్మీకి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని యువ నాయకులు నేటి విద్యా శాఖ మాత్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని అలాగే మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకి సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని అలాగే బలహీన వర్గాల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లాలో బీసీ భవన్ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తారని అలాగే వాల్మీకి భవన నిర్మాణానికి కృషి చేస్తానని రాష్ట్రంలో వాల్మీకులందరినీ ఎస్టీలుగా గుర్తించేటందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారి దృష్టికి తీసుకుపోతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు మరియు బలహీన వర్గాల నాయకులు దేవరాల సుబ్రహ్మణ్యం పి.ఎల్ రావు పద్మజా యాదవ్ అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, అక్టోబర్ 07 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్ చిన్నమండెం మండలం, కొత్తపల్లి గ్రామం, వట్టంవాండ్ల పల్లెలో మంగళవారం జరిగిన పొలిమేర ఆనందరెడ్డి, హిమ బిందువుల కుమారుడు నిశల్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకల్లో రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఐ జాన్సన్ బాబు రావు మృతి

జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి సంతాపం



అన్నమయ్య జిల్లా అక్టోబర్ 7 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్ అన్నమయ్య జిల్లాలో విధులు నిర్వహించిన సీఐ, ఐ.జాన్సన్ బాబు రావు (45) అనారోగ్యంతో సోమవారం రాత్రి కర్నూలులో మృతి చెందారు. ఎ.క్యాంపులో నివాసముండే ఆయనకు విరేచనాలు రావడంతో ముందుగా ప్రైవేటు ఆసుపత్రిలో, అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కడప జిల్లా ముద్దనూరుకు చెందిన జాన్సన్ బాబు రావు 2002లో ఎస్సైగా ఉద్యోగంలో చేరి, అనంతరం సీఐగా పదోన్నతి పొందారు. ప్రస్తుతం తాత్కాలిక నియామకంపై కర్నూలు వీఆర్‌లో విధులు నిర్వర్తిస్తున్నారు. సీఐ మృతి పట్ల జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, ఐపీఎస్ గారు తీవ్ర సంతాపం తెలిపారు. “పోలీసు అధికారిని ఇంత దురదృష్టకర రీతిలో కోల్పోవడం బాధాకరం. కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం” అని ఎస్పీ గారు భరోసా ఇచ్చారు. మృతుని స్వగృహం ముద్దనూరులో మంగళవారం ఆయన భౌతికకాయానికి, అన్నమయ్య జిల్లా కోర్టు మానిటరింగ్ సెల్ ఇన్స్పెక్టర్ ఏ. ఆదినారాయణ రెడ్డి, పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది నివాళు లర్పించారు. జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు పోలీసులు కుటుంబాన్ని పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం ?1 లక్ష నగదు ఆయన సతీమణి ఆశ్రిత మంజూష గారికి అందజేశారు. మృతునికి భార్య, తల్లి ఉన్నారు.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రొద్దుటూరు మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా చెవుల భాస్కర్




ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7 హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రొద్దుటూరు మండల ఎస్సీ సెల్ చైర్మన్ గా చెవుల భాస్కర్ ని యమించినట్లు ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎడ్యుకేషనల్ చైర్మన్ డాక్టర్ ఆరికొండ ప్రతాప్ కుమార్ పత్రికాముఖంగా తెలియజేశారు. చెవుల భాస్కర్ మాట్లాడుతూ ముందుగా నాకు ఈ అవకాశం కల్పించిన నేషనల్ చైర్మన్ తాలూరి ప్రసన్న కుమార్ కి అలాగే జిల్లా చైర్మన్ డాక్టర్ వి డేవిడ్ కల్యాణ రాజ్ కి అలాగే రాయలసీమ వర్కింగ్ కమిటీ చైర్మన్ నేసె జాన్ పాల్ కి అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గ చైర్మన్ డాక్టర్ ఆరికొండ ప్రతాప్ కుమార్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ నా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను రాగద్వేషాలకు అతీతంగా పరిష్కారం చూపించుటలో నా వంతు కృషి చేస్తానని, ఎస్సీ ల మీద జరిగే దాడుల విషయంలో అన్యాయాల విషయంలో రాజీలేని పోరాటం చేస్తానని చెవుల భాస్కర్ తెలియజేశారు.

# వాట్సాప్ ద్వారా ప్రభుత్వ అందించే సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**జిల్లాలో భూగర్భ జలాలు పెరగడమే ధ్యేయంగా పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**



**రాయచోటి అక్టోబర్ 07 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** వాట్సాప్ ద్వారా ప్రభుత్వము అందించే సేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని జిల్లాలో భూగర్భ జలాలు పెరగడమే ధ్యేయంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు మంగళవారం సాయంత్రం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సబ్ కలెక్టర్లు ఆర్డిఓ తాసిల్దార్లు మునిసిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు నీటిపారుదల శాఖ హౌసింగ్ శాఖ తదితర శాఖల అధికారులతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమాలు, పి జి ఆర్ ఎస్ ద్వారా అందిన సమస్యల పరిష్కారం, వాట్సాప్ గవర్నెన్స్, జీవో ఎంఎస్ నెంబర్ 30, ప్రజల నుండి వివిధ అంశాలపై తీసుకున్న ప్రజాభిప్రాయ సేకరణ, జలజీవన్ మిషన్ కు అవసరమయ్యే భూసేకరణ, రీ సర్వే, నరేగా, చిన్న తరహా నీటిపారుదల, స్వచ్ఛ ఆంధ్ర, తదితర అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమాలను ప్రజలందరికీ చేరువయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలని కార్యక్రమాల అనంతరం సంబంధిత ఫోటోలను వెబ్సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. బ్యాంకర్లతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని జిఎస్టి తగ్గింపు పై ప్రజల్లో అవగాహన పెంచేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్లను ఆర్డిఓ ను ఆదేశించారు. విభిన్న సామర్థ్యాలు కలిగిన కలిగిన వారి పింఛన్లపై సమీక్షిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు డిఆర్డిఏ శాఖలు సమన్వయంతో వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎంపీడీవోలు ఈ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా అందే సమస్యలపై పరిష్కారాలను నాణ్యతతో ప్రజలకు అందేలా చూడాలన్నారు. అర్జీదారులతో సఖ్యతగా మెలగాలని మానవతా దృక్పథంతో వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 30 పైసమీక్షిస్తూ రెగ్యులరైజేషన్ ప్రక్రియలో పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలపై ప్రజల్లో ఎక్కువగా అవగాహన కల్పించి వాట్సాప్ ద్వారా అంది సేవలను వినియోగించుకునేలా చేయాలన్నారు. జలజీవన్ మిషన్ కార్యక్రమంలో గ్రామీణ నీటి సరఫరా శాఖకు అవసరమయ్యే భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. చిన్న తరహా నీటిపారుదల శాఖపై సమీక్షిస్తూ ట్యాంకులు పూర్తిగా నిండేలా చర్యలు తీసుకోవాలని మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకంతో సమన్వయం చేసుకొని వర్షం పడినప్పుడు ట్యాంకులు నిండి భూగర్భ జలాలు పెరిగేలా చూడాలన్నారు. రీ సర్వే పై సమీక్షిస్తూ మొదటి ఫేస్ లో చేసిన తప్పులు రెండవ ఫేస్ లో చేయకుండా చూడాలని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. స్వర్ణాంధ్ర 247 పై సమీక్షిస్తూ అన్ని శాఖల ఉన్నతాధికారులు వారి శాఖలకు సంబంధించిన వివరాలను సిపిఓ కి అందించాలని సూచించారు. హౌసింగ్ శాఖ పై సమీక్షిస్తూ స్టేజ్ కన్వర్షన్ లో పురోగతి సాధించాలని ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై సమీక్ష ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ కార్యక్రమాన్ని 100% జరిగేలా చూడాలన్నారు. చెత్త సేకరణ పై ప్రజాభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని సంబంధిత గ్రామపంచాయతీలు చర్యలు చేపట్టాలన్నారు. మునిసిపల్ పరిపాలన పై సమీక్షిస్తూ మునిసిపాలిటీలలో నీటి సరఫరా జరిగే పైప్ లైన్లు డ్రైనేజీ పైప్లైన్లు కలవకుండా చూడాలని మంచినీరు కలుషితం కాకూడదని దీనికి చేపట్టాల్సిన చర్యలను వెంటనే చేపట్టాలన్నారు. అన్న క్యాంటీన్లు పరిశుభ్రంగా ఉండాలని, భోజనం సమయానికి ప్రజలకు అందేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నిజం చేసుకునే వారికి , యలమంచిలి ఇన్ఫ్రా ఆధ్వర్యంలో సదవకాశం..

**బ్యాంకు రుణం పొందే అవకాశం!**

**అన్ని మౌలిక వసతులతో ఫ్లాట్లు నిర్మాణం!**

**40 అడుగుల రహదారులతో...డ్రైనేజీ నిర్మాణం!**

**ఇంటి నివాసాల మధ్య ఫ్లాట్లు ఏర్పాటు!**

**ముందస్తు పెట్టుబడికి...విలువైన రాబడి!**

**అనుమతులతో ఫ్లాట్ల నిర్మాణం!**











**జి.కొండూరు:(సెప్టెంబర్ 07,ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు మండలం,జి.కొండూరు గ్రామం శివ సాయి హెూటల్ సమీపాన....బైపాస్ రోడ్ లో... రియాల్టర్ గణేష్ ఆధ్వర్యంలో "యలమంచిలి ఇన్ఫ్రా రియల్ ఎస్టేట్ "కార్యాలయాన్ని ఈ వారంలో ప్రారంభించారు. ఈ ఆఫీస్ ప్రారంభానికి పలువురు ముఖ్య నేతలు,రియల్ ఎస్టేట్ బిల్డర్లు,రియాల్టర్లు,తదితరులు పాల్గొనగా.... యలమంచిలి ఇన్ఫ్రా కన్సెక్షన్ రియాల్టర్ గణేష్ ఆఫీస్ లో వేద పండితుల మంత్ర ఉచ్చారణలతో. ..ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా జ్యోతి విలేకరి రియాల్టర్ గణేష్ ను కలిసి.... వివరణ కోరగా ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ...సొంత ఇంటి కల నిజం చేసుకోవాలని కోరిక ప్రతి ఒక్కరికి ఉంటుందని,కానీ నేడు పెరిగిన భూమి ధరల రీత్యా సామాన్యుడు నివాసాలకు ప్లాట్లు కొనలేని పరిస్థితి ఏర్పడటం ఒక కారణమైతే... మరొక కారణం కొన్న ప్లాట్లు వెంటనే ఇల్లు నిర్మించేటందుకు వసతులు అవకాశాలు లేకపోవడం వలన,సామాన్య... మధ్య తరగతి ప్రజలు సొంత ఇంటి కల ఆశ నిరాశగానే మిగిలిపోయిందన్నారు.కానీ నేడు యలమంచిలి ఇన్ఫ్రా కన్సెక్షన్ వారు ఆధ్వర్యంలో జి.కొండూరు పినపాక గ్రామాల మధ్య...ఇంటి నివాసాల మధ్య అనేక మౌలిక వసతులతో.... వెంటనే ఇంటిని నిర్మించుకునేటందుకు అవకాశంగా అతి తక్కువ ధరల్లో...ఫ్లాట్ లభించే విధంగా రియల్ ఎస్టేట్ ప్లాట్లను నిర్మించడం జరుగుతుందని రియాల్టర్ గణేష్ తెలిపారు. అలాగే ఇల్లు నిర్మించుకునే వారికి బ్యాంకులో రుణం పొందే అవకాశం ఉందన్నారు.అలాగే అనుమతులతో ఫ్లాట్లు నిర్మిస్తున్నట్లు గణేష్ తెలిపారు. యలమంచిలి ఇన్ఫ్రా ఫ్లాట్లు విజయవాడ-భద్రాచలం ప్రధాన జాతీయ రహదారి పక్కన...త్వరలో ఏర్పడే రింగ్ రోడ్డుకి సమీపాన... కొండపల్లి ఐడియా కంపెనీలకు అతి దగ్గరలో.... కొండపల్లి రైల్వే స్టేషన్ సమీపాన, ఇబ్రహీంపట్నం విటిపిఎస్ అతి చెరువులో....40 అడుగుల రహదారులతో... డ్రైనేజీ సౌకర్యాలతో.... ఆహ్లాదకరమైన ప్రదేశాల్లో ఫ్లాట్లు నిర్మించడం జరిగిందని, రియాల్టర్ గణేష్ తెలిపారు. ఫ్లాట్స్ కొని ముందస్తు పెట్టుబడి పెట్టుకునే వారికి,రాబోయే కాలంలో ఫ్లాట్లకు మంచి రాబడి లభిస్తాయని గణేష్ తెలిపారు.అలాగే యలమంచిలి ఇన్ఫ్రా కన్సెక్షన్ వారు ఫ్లాట్లు వేస్తుండడంతో... ఈ ఫ్లాట్లు సమీపాన ఉన్న పంట పొలాల రైతులు....తమ భూములకు ధరలు పెరిగయని హర్షం వ్యక్తం చేస్తుండటం విశేషం!ఏది-ఏమైనా ఫ్లాట్లు కొని వెంటనే ఇల్లు నిర్మించుకునే ఫ్లాట్లు కొనుగోలు దారులకు.. .యలమంచిలి ఇన్ఫ్రా కన్సెక్షన్ వారు కల్పించిన అవకాశం కొనుగోలు దారులకు మంచి అవకాశం అని చెప్పవచ్చు. యలమంచిలి "ఇన్ఫ్రా కన్సెక్షన్" వారు ముందు.. .ముందు మరింత అభివృద్ధి చెంది పేరు గడించాలని ఆశిద్దాం!!

## పాఠశాలలు భవిష్యత్తు కు పునాదులు

**91 వ వార్షికోత్సవం కు హాజరవడం ఆనందంగా ఉంది**

**ప్రతి పాఠశాల దేవాలయం తో సమానం**

**పూర్వపు విద్యార్థులు పాఠశాల అభివృద్ధి కు చేయూత అందించాలి**

**రాజంపేట టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు**






**రాజంపేట అక్టోబర్ 07 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** పాఠశాల లు భవిష్యత్తు పునాదులు అని, ప్రతి పాఠశాలను దేవాలయంగా భావించి క్రమశిక్షణతో ముందుకు వెళితే ఉన్నత శిఖరాలకు ఎదగవచ్చని రాజంపేట టిడిపి ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారు తెలియజేశారు. మంగళవారం రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల సెంట్రల్ హాల్లో పూర్వపు విద్యార్థులచే నిర్వహించిన కమ్మ డిస్టిక్ బోర్డ్ హై స్కూల్ 91 వ వార్షికోత్సవ వేడుకలకు చమర్తి జగన్మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వపు విద్యార్థులు వార్షికోత్సవ వేడుకలు చేయడం చాలా ఆనందంగా ఉందని, 91 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు నిలయంగా మారిన పాఠశాలలో తాను ముఖ్యఅతిథిగా ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని, ప్రతి పూర్వపు విద్యార్థి వారు చదువుకున్న పాఠశాల విషయంలో చేయూతను అందిస్తే ప్రతి పాఠశాల మౌలిక వసతులతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలియజేశారు. పాఠశాలలను దేవాలయంగా, ఉపాధ్యాయులను దేవుళ్ళుగా భావిస్తే భవిష్యత్తులో అడగకుండానే వరాలు లభిస్తాయని, అందుకే ప్రతి విద్యార్థి తమ చదువుకున్న పాఠశాలతో పాటు గురువులను కూడా గౌరవించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ ఉపాధ్యాయ సిబ్బంది, స్టూడెంట్స్, పలువురు ముఖ్య నాయకులు కార్యకర్తలు కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## తగలబెట్టిన వ్యక్తిని అరెస్టు చేయాలి...!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 7( ప్రజా జ్యోతి న్యూస్)** చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి దేశ బహిష్కరణ చేయాలని బహుజన సమైక్య జిల్లా అధ్యక్షుడు పాముల రాఘవయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేవళంపేటలో ఓ కమ్మ నాయుడు అంబేద్కర్ విగ్రహాన్ని నిప్పు అంటించి కాల్చి వేయడం బాధాకరమన్నారు. తాము దైవంగా భావించే అంబేద్కర్ విగ్రహాలను తగలబెడితే బహుజన సమైక్య చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. వెంటనే ఆ కమ్మ నాయుడుని దేశ బహిష్కరణ చేయకపోతే తమ ఉద్యమాలు ఉద్రిక్తత అవుతాయని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అంబేద్కర్ విగ్రహాలను కాపాడేందుకు కొత్త చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, దార్ల చంద్ర, మురళి, రమణయ్య, పెంచలయ్య, రమణయ్య, కొండయ్య, రామారావు, దాసు, దేవ సహాయం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ ఆఫీస్ లో కౌన్సిలర్లతో సాధారణ సమావేశం..!



**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్ )** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ ఆఫీస్‌లో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సాధారణ సమావేశంలో మొత్తం 9 అజెండాలను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ 9 అజెండాలను కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రస్తుతానికి ఉన్న 20 వార్డులను 27 వార్డులుగా మార్చడం జరిగిందని చైర్‌పర్సన్ తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ గ్రేడ్-2 మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ అయినందుకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, మున్సిపల్ శాఖ మంత్రి శ్రీ పొంగూరు నారాయణ గారికి, ఎంపీ శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీ వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ శ్రీ బాలకృష్ణ , , వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోలో మెకానిక్ గా కాంట్రాక్టు ప్రతిపదికన పని చేయుటకు అవకాశం

**డిపో మేనేజర్ మహేశ్వర్ రెడ్డి**



**రాయచోటి అక్టోబర్ 07 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** రాయచోటిలోని ఆర్టీసీ డిపోలో అదనపు మెకానిక్ గా కాంట్రాక్ట్ ప్రతిపాదికన పనిచేయుటకు అవకాశం కల్పిస్తున్నట్లు రాయచోటి డిపో మేనేజర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐటిఐ లో డీజిల్ మరియు మోటార్ మెకానిక్ గా ఉత్తీర్ణత సాధించి రాయచోటి డిపోలో అదనపు మెకానిక్ గా కాంట్రాక్ట్ ప్రతిపాదికన పని చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని అన్నారు. కావున ఐటిఐ నందు డీజిల్ మరియు మోటార్ మెకానిక్ గా ఉత్తీర్ణత సాధించిన వారు సర్టిఫికెట్లతో రాయచోటిలోని డిపో మేనేజర్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు

## ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై వేటు



**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 7 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** అన్నమయ్య జిల్లా, ములకలచెరువు ఎక్సైజ్ సీఐ హిమబిందుపై వేటు పడింది. ములకల చెరువు కేంద్రంగా టీడీపీ నేతల నకిలీ మద్యం తయారీని గుర్తించడంలో అలసత్వం కారణంగా హిమబిందు పై ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జయరాజ్ సీఐపై వేటు వేశారు. విజయవాడ ఎక్సైజ్ కమిషనర్ ఆఫీసుకు హిమబిందును అటాచ్ చేస్తూ ఉత్తర్వులను మంగళవారం చేశారు. లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ సీఐ కిషోర్ ను ములకలచెరువు ఎక్సైజ్ సీఐ బాధ్యతలు అప్పగించారు.

## సంబేపల్లి కొత్త ఎస్సైగా కె. రవికుమార్ బాధ్యతలు స్వీకరణ



**అన్నమయ్య జిల్లా, అక్టోబర్ 7 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** సంబేపల్లి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా కె. రవికుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో రామసముద్రం ఎస్సైగా విధులు నిర్వర్తించిన రవికుమార్, బదిలీపై రాయచోటికి వచ్చి, జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు సంబేపల్లి ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై కె. రవికుమార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# ఘనంగా వాల్మీకి జయంతి...

**సీతారాంపురం అక్టోబర్ 07(ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని ప్రభుత్వ ఆఫీసుల యందు వాల్మీకి జయంతి కార్యక్రమం జరుపుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ జిల్లా కమిటీ మెంబర్ సింగాల నాగేష్ యాదవ్ మాట్లాడుతూ వాల్మీకి జయంతి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషంగా ఉందని యువ నాయకులు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుని, ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వాల్మీకి కార్పొరేషన్ ఏర్పాటు చేసి వాల్మీకుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని, అలాగే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు, జిల్లా కేంద్రంలో వాల్మీకి భవనం నిర్మాణానికి ప్రతిపాదనలు జిల్లా బీసీ నాయకులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని త్వరలో పనులు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు, అంతేకాకుండా రాష్ట్రంలో ఉండే బీసీలలో వాల్మీకి బోయ సామాజిక వర్గం చాలా వెనుకబడి ఉన్నది, కొన్ని జిల్లాలలో వాల్మీకి బోయలు బీసీలుగాను, ఏజెన్సీ ప్రాంత జిల్లాలలో ఎస్టీలు గా ఉన్నారు, ఎన్ని ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన ఎవరు పట్టించుకోని పరిస్థితి లేకపోయినా తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం వాల్మీకి బోయలను ఎస్టీలుగా చేరుస్తామని హామీ ఇచ్చారు అని ఆయన అన్నారు, మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు త్వరలోనే వాల్మీకి బోయలకు తగిన ప్రాధాన్యమిచ్చి వారికి తగు న్యాయం చేస్తారని తెలిపారు, రామాయణ కావ్యాన్ని రచించడం ద్వారా కుటుంబ జీవన విలువలతో పాటు సమాజశాంతికి దారి చూపిన ఆదికవి వాల్మీకి, అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, అధికారులు, పెద్దలు పాల్గొన్నారు, అలాగే తాసిల్దార్ ఆఫీస్ యందు, మండల విద్యాశాఖ ఆఫీస్ యందు వాల్మీకి జయంతిని ఘనంగా జరుపుకున్నారు.



# లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డులో జీవాల సంత సందర్శన





జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి
మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్

**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 7 ప్రజా జ్యోతి** లక్కిరెడ్డిపల్లి మండలంలో మంగళవారం పశువుల జీవాల సంత మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి అక్కడికి హాజరు కావడం జరిగింది అక్కడ ఉండబడినటువంటి సమాచారాన్ని మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ కొంతకాలం ఎటువంటి గేట్లు గేట్లు లేకుండా ఫ్రీగా రైతులే వచ్చి వారు తోలకచినటువంటి మేకలు పశువులు అన్నీ కూడా ఎటువంటి షరతులు లేకుండా అమ్ముకొని పోవచ్చునని వారన్నారు ఆ తర్వాత అక్కడ ఉండబడి నటువంటి వ్యాపారస్తుల రైతులను అడిగి తెలుసుకున్నారు జిల్లాలో ఉండబడి నటువంటి సంతలు ఎటువంటి సౌకర్యాలు లేకుండా వాళ్ళు ఇష్టానుసారంగా గేట్లు రాబోతున్నారు అందుకుగాను ఈరోజు మేము ఇక్కడికి రావడం జరిగింది ఒక జీవానికి వచ్చి 30 రూపాయలు పశువుకు వచ్చి 54 తీసుకుంటూ మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు చెప్పడం జరిగింది ఈ సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉండబడినటువంటి సంతలన్నీ కూడా ఒక విటరిని డాక్టర్ గాని నీళ్ల సౌకర్యం గాని ఏమీ లేకుండా వాళ్ళ ఇష్టానుసారంగా వాళ్ళు గేట్లు రాబడుతున్నారని అయితే రైతు పొలాలు పెట్టి గిట్టుబాటు ధర లేక పెట్టిన పంట చేతికి రాక దివాలను పూజించుకుంటూ సంతలకు పోయే అమ్ముకొని బతకాల్సిన పరిస్థితి రైతుకు ఎదురైందని జిల్లాలో జరుగుతున్న సంతలోకు దానికి సంబంధించి వాళ్ళ ఇష్టానుసారంగా గేట్ చేసిన యజమానులు ప్రవర్తిస్తున్నారని ఇక్కడ జరుగు తున్నటువంటి చెంతకు మీరు ఏమీ ఆలోచించకుండా మీ జీవాలను మీరే ఏ ఒక్క షరతులు లేకుండా అమ్ముకొని పోవు అని రైతులకు రైతు సోదరీ సోదరులకు తెలియజేశారు ఈ కార్యక్రమాల్లో మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ వీరిద్దరూ కూడా అక్కడికి హాజరు కావడం జరిగింది.

# పరిసుభ్రతకు లభించిన విలువైన గుర్తింపు...!

**బుచ్చిరెడ్డిపాలెం అక్టోబర్ 7 ( ప్రజా జ్యోతి న్యూస్)** బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్మికుల కృషికి గౌరవం దక్కింది. నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీయుత హిమాన్షు శుక్లా చేతుల మీదుగా 'స్వచ్ భారత్ అవార్డు' అందుకున్న మున్సిపల్ మహిళా కార్మికురాలు నరసమ్మ పట్టణం గర్వాన్ని మరింత పెంచారు.

**అవార్డు వేడుకలో గర్వకారణం**

జిల్లాలో స్వచ్ఛత, పరిశుభ్రత పనుల్లో అత్యుత్తమ సేవలందించినందుకు గుర్తింపుగా స్వచ్ భారత్ అవార్డుతో నరసమ్మ సన్మానించబడ్డారు. అవార్డు అందజేశారు గౌరవ నెల్లూరు జిల్లా కలెక్టర్ శ్రీయుత హిమాన్షు శుక్లా. ఆ సందర్భంలో నరసమ్మ "పట్టణ ప్రజల పరిశుభ్ర జీవనానికి సేవ చేయడం నా బాధ్యత, ఈ గౌరవం మున్సిపల్ బృందానికి దక్కిన గుర్తింపు" అని అన్నారు.

**కమిషనర్, చైర్‌పర్సన్ శుభాభినందనలు**

అవార్డు గ్రహీత నరసమ్మ కు మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ ,చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, నరసమ్మకు శుభాభినందనలు తెలిపారు. పట్టణ పరిశుభ్రత కోసం తాము నిరంతరం పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందిలో ఇలాంటి గుర్తింపు రావడం అందరికీ గర్వకారణమని పేర్కొన్నారు.

**కౌన్సిల్ ఆనందం, ఘన సన్మానం**

స్వచ్ఛ భారత్ అవార్డు ప్రతిష్ట పట్టణానికి చేరిందని భావించిన మున్సిపల్ కౌన్సిల్ నరసమ్మను కౌన్సిల్ సమావేశంలో ఘనంగా సన్మానించింది. పూలమాలలతో, అభినందనా పత్రంతో, పట్టు వస్త్రాలతో నరసమ్మకు ఘనత చేకూర్చింది.

**మున్సిపల్ సిబ్బంది కష్టసాధ్యమైన సేవ**

ఈ విజయంతో బహిరంగమవుతున్నది మున్సిపల్ సిబ్బంది అనుభవించే కష్టపడి చేసే సేవ. ప్రతిరోజు తెల్లవారుజాము నుంచి చెత్త సేకరణ, వీధుల ఊడ్చడం, డ్రైనేజీల శుభ్రత, చెత్త నిల్వ కేంద్రాల నిర్వహణ వంటి విపరీతమైన శ్రమతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే వారి లక్ష్యం. వర్షాకాలం, ఎండాకాలం, పండుగ రద్దీ ఎలాంటి పరిస్థితుల్లోనూ వారు వెనుకడుగు వేయకుండా పనిని కొనసాగించడం ప్రతిష్టాత్మకంగా మారింది.




**పట్టణ ప్రజల కృతజ్ఞత**

పట్టణ పరిశుభ్రతకు నిత్యం చెమటోడ్చే ఈ సిబ్బందిని చూసి ప్రజలు కూడా కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తున్నారు. నరసమ్మ అవార్డు అందుకోవడం వల్ల మున్సిపల్ పరిశుభ్రత బృందం మీద మరింత గౌరవం, మరింత ఉత్సాహం పెరిగిందని మున్సిపల్ సిబ్బంది ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మానం కేవలం ఒక వ్యక్తి గెలుపుకే కాకుండా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ సిబ్బందంతా చేస్తున్న పరిసుభ్రత మిషన్‌కు లభించిన విలువైన గుర్తింపుగా తెలియజేసారు.

## వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**గుంతకల్లు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా రాయదుర్గం తాలూకా కనేకల్ మండలం అంబాపురం గ్రామంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ మెగా రక్తదాన శిబిరానికి సుమారు 65 మంది యువకులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ హెచ్ ఆర్ పి ఎఫ్ నేషనల్ వైస్ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బిఎస్ కృష్ణారెడ్డి,జోనల్ ప్రెసిడెంట్ నాగార్జున,కార్మిక ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు టి.జి.సురేష్,కార్మిక ఐక్యవేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి రాకెట్ల మస్తాన్,రాయదుర్గం తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడూ రు సురేష్ రెడ్డి,కనేకల్ మండల ప్రెసిడెంట్ బి.వెంకటేష్, బొమ్మనహాల్ మండల ప్రెసిడెంట్ కె శంకర్,ఉంతకల్ ఎర్రిస్వామి,బ్రహ్మసముద్రం మండలం ప్రెసిడెంట్ అనిల్ కుమార్,అంబాపురం గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎంతోమంది రక్తం లేక చనిపోతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అందువలన ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలని,దీనివలన ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని, మనం చేసే రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడుగలుగుతామని అన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ డిఎం హెచ్ఓ



**దుత్తలూరు అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి న్యూస్)** ప్రతినిధి దుత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ బ్రిజిత పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు మాత శిశు సంరక్షణతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత హైరిస్క్ గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు వైద్యులు అఖిల్ సూపర్వైజర్ ఖాజామొహిద్దీన్ ఆశా వర్కర్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పి. ఏ పవిత్ర కుమారి.




**సీతారామపురం (అక్టోబర్ 7) ప్రజా జ్యోతి న్యూస్** ఇంటర్నేషనల్ టీచర్ డే సందర్భంగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు గడ్డపాటి విజయ్ రాజు, మైనారిటీ కమిషన్ వైస్ చైర్మన్ శంకర్ లూకే చేతుల మీదుగా సీతారామపురం మండలం సంగసానిపల్లి ఎంపీపీ స్కూల్ టీచర్ గా పని చేస్తున్న పి.ఏ పవిత్ర కుమారి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మంగళవారం హైద్రాబాద్ లోని రవీంద్ర భారతిలో అందుకున్నారు.జిల్లాలో ముగ్గురు ఉపాధ్యాయులకు అవార్డు వరించింది. అందులో మన సీతారామపురం మండలం నుంచి పవిత్ర కుమారి కి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావటంతో ఆమెకి మండల విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు అభినందనలు, హర్షం వ్యక్తంచేశారు. పలువురు అభినందనలు తెలిపారు.

## ప్రజలు జాగ్రత్తలు వహించాలి....!

ఎస్సై శివకృష్ణారెడ్డి




**సీతారాంపురం అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్)** మండలంలోని ప్రజలు అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్లపై అప్రమత్తంగా ఉండాలని సైబర్ మోసగాళ్లు ప్రజల్ని మోసగించడానికి ఫోన్ చేసి మీ మీద ఎఫ్ఐఆర్ ఉంది మేం పోలీస్ ఆఫీసర్ అని చెప్పి మిమ్మల్ని తప్పుదోవ పట్టించి మీ ఆధార్ కార్డు నెంబరు మీ బ్యాంక్ అకౌంట్ అడిగి నీకు ఓటిపి వచ్చింది చెప్పండి అని అంటారు, అటువంటి వారి దగ్గర జాగ్రత్త వహించి వారి ట్రాప్ లో పడకుండా ఉండాలని అన్నారు, అంతేకాకుండా మిమ్మల్ని వీడియో కాల్ లో ఉండమని మిమ్మల్ని బలవంతంగా ఒత్తిడి చేస్తూ బెదిరింపుల రీతిలో మాట్లాడుతూ వేధించి డబ్బు అడుగుతారు అలాంటి సమయంలో 1900 కాల్ కు ఫిర్యాదు చేసి పోలీసులను సంప్రదించాలి అని తెలిపారు, ప్రజలు జాగ్రత్త వహించి సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండాలని విలేకరుల సమావేశంలో ఎస్సై తెలిపారు

## నాగభూషణం కళాశాలలో ఎన్. సి. సి. లో ఆర్మీ ఎన్రోల్మెంట్ సెలెక్షన్స్



**బద్వేల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్)** గత కొన్ని దశాబ్దాలుగా బద్వేల్,శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ (అటానమస్) కళాశాల లో విద్యార్థులకు ఎన్. సి. సి. లో శిక్షణను ఇప్పిస్తున్నారని ఇందులో భాగం గా ఆర్మీ ఎన్రోల్మెంట్ సెలెక్షన్స్ జరిగాయని కళాశాల పరిపాలన అధికారి వెంకట సాయి కృష్ణ తెలిపారు. కళాశాల నుంచి 40 మంది విద్యార్థులు ఆర్మీ ఎన్రోల్మెంట్ కి సెలెక్ట్ అయ్యారని ఆయన తెలియజేశారు.ఈ ఎంపిక ప్రక్రియ లో కల్నల్ యన్.సూర్యనారాయణ మూర్తి, లెఫ్టినెంట్ కల్నల్ హెచ్. లలిత్ బాబు, సుబేధార్ ఏ.వి. అనిల్ కుమార్, సుబేధార్ రూపేంద్రజిత్ సింగ్ , కళాశాల ఎన్. సి. సి. లెఫ్టినెంట్ బాల ఓబులేసు పాల్గొనారు.

## పంచాయతీలో చెత్త సేకరణపై ఆకస్మిక తనిఖీ

డాక్టర్ శ్వేతా. భాను ప్రకాష్




**అన్నమయ్య జిల్లా అక్టోబర్ 7 ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్** మండలంలో ఆశా డే కార్యక్రమాన్ని గురించి సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య మాట్లాడుతూ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే చేయాలని తడి చెత్త పొడి చెత్త డంపింగ్ యార్డును గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని క్లియర్ చేయాలని ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు యం. ల్. హెచ్ పి. లు లార్వా సర్వేలను ప్రతి కుటుంబాన్ని సందర్శించినప్పుడు సిమెంట్ తొట్టెలు. ప్లాస్టిక్ డ్రమ్ములు. పాత టైర్లు ట్యూబులను.పాత రోళ్లు వాడి పారేసిన టెంకాయ బొచ్చలు పాత కూలర్లు ఫ్రిడ్జు తొలగించి శుభ్రం చేయించాలని తెలిపారు ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలు పర్యటించేటప్పుడు వర్షాకాలం వచ్చే వ్యాధులు డెంగ్యూ చికెన్ గునియా మలేరియా ఫైలేరియా స్క్రబ్ టైపు ఫీవర్ విస్తృతంగా ప్రచారం చేయాలని అబైట్ మందును పిచికారి చేయించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి యం పి హెచ్ ఈ ఓ.వి. అహమ్మద్ ఆరోగ్య కార్యకర్తలు యం ల్ హెచ్ పి లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు:






వైఎస్ఆర్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక.

**ఎమ్మిగనూరు అక్టోబర్ 07(ప్రజా జ్యోతి ) :** నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బుట్టా రేణుక,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వాల్మీకి సోదరులతో కలిసి ర్యాలీగా బయలుదేరి, ఎమ్మిగనూరు పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బుట్టా రేణుక ఆదేశాల మేరకు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బోయబజారి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు బోయ రాజు ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి నాయకులు, వాల్మీకి సోదరులతో కలిసి భారీ బైక్ ర్యాలీతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గరకు చేరుకొని బయలుదేరారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా భోజన కార్యక్రమం నిర్వహించారు. బుట్టా రేణుక స్వయంగా భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన ఆదికావ్యం రామాయణం సత్యం, ధర్మం,న్యాయం వంటి విలువలను మానవాళికి బోధిస్తుంది.శ్రీరాముడి ఆదర్శ జీవితం,ఆయన కర్తవ్యనిష్ఠ, కుటుంబ బంధాలు, రాజధర్మం వంటి అంశాలను ఆయన తన కవిత్వంలో అద్భుతంగా చిత్రించారు.వాల్మీకి మహర్షి సాహిత్య కీర్తి యుగయుగాలపాటు నిలిచిపోయేంత గొప్పది. ఆయన సృష్టి భారతీయ సంస్కృతి, నీతి, నైతిక విలువలకు మార్గదర్శకంగా నిలిచింది.అందుకే ఆయనను మహర్షి వాల్మీకి జయంతి రోజున ఎంతో గౌరవంగా జ్ఞాపకం చేసుకుంటారు. వాల్మీకిని బోయలు ఆరాధ్య దైవంగా పూజిస్తారని, మన తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకులను బోయలు అంటారని, బోయలను ఒక్కో రాష్ట్రంలో ఒక్క విధంగా పిలవడం దురదృష్టమని మన తెలుగు రాష్ట్రాల్లో బోయలను బీసీలుగా, కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగా పిలవడం వాళ్లకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని,నేను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్లో బోయలను ఎస్టిలో చేర్చాలని చెప్పడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం దీనిపైన దృష్టి ఉంచి వాళ్ల ప్రధానంగా ఉన్న సమస్య బోయలను ఎస్టీగా గుర్తించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ మురారి రెడ్డి,ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు బిఆర్ బసి రెడ్డి, గోనెగండ్ల మండల అధ్యక్షులు కె.వి.కృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి,వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కే. సునిల్ కుమార్,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, వాల్మీకి సోదరులు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ నెంబరు, వార్డు ఇన్చార్జిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానీకానికి మార్గదర్శకుడు మహర్షి
# వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న





డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 7 ,(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలంలో కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఘనంగా వాల్మీకి జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల వాల్మీకి విగ్రహానికి ఘన నివాళులర్పించిన మంత్రి సోదరుడు టిడిపి యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని లోకానికి చాటిన ఆ మహా పురుషుని జయంతిని జరుపుతున్నందుకు సంతోషంగా ఉంది. లక్కిరెడ్డిపల్లి మండలం హై స్కూల్ నందు జరిగిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో అధ్యాపకులు విద్యార్థులు మరియు మండల టిడిపి నాయకులతో కలిసి ఘన నివాళులర్పించారు. ఆదర్శ జీవితాన్ని గడపడానికి మానవులు ఆచరించాల్సిన ధర్మాలన్నిటినీ శ్రీ రామాయణ మహాకావ్యంలో పొందుపరచిన ఆదికవి వాల్మీకి జయంతిని అందరూ కలిసిమెలిసి చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏపీఐఐసీ డైరెక్టర్ కొండ భాస్కర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ షఫీ నాయక్, వైస్ చైర్మన్ మల్లికార్జున, మండల నాయకులు మదన్మోహన్, ఉమాపతి రెడ్డి, ఆరిఫ్, దళిత వేదిక ఓబులేసు మరియు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైదుకూరు రోడ్లన్నీ జలమయం కావటానికి
# ఇరిగేషన్, మున్సిపల్ అధికారులే కారణం


- సిపిఎం విమర్శ

నీళ్లను తోడేందుకు వెనువెంటనే చర్యలు చేపట్టాలి




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** మైదుకూరు మున్సిపాలిటీలో అధికారుల అతి జాగ్రత్త వల్లే గత రెండు రోజులుగా పొట్టి శ్రీరాములు సర్కిల్ మొత్తం నీళ్లతో నిండిపోయిందని సిపిఎం మండల కార్యదర్శి షరిఫ్ ఆరోపించారు. మైదుకూరు మున్సిపాలిటీలో సోమవారం మధ్యాహ్నం నుండి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి దగ్గర నుండి కూరగాయల మార్కెట్ పొట్టి శ్రీరాములు, బద్వేల్ రోడ్డు భారత్ తీయేటర్, పొట్టి శ్రీరాములు సర్కిల్, రంగసింహ హాస్పిటల్ వరకు మోకాలెత్తు వర్షపు నీరు,మురుగు నీటితో రోడ్లన్నీ నిండి ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో మంగళవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఎర్రచెరువు, నీరునిల్వ వున్న ప్రాంతాలను సిపిఎం మండలకమిటీ ఆధ్వర్యంలో పర్యటించారు. అనంతరం పొట్టి శ్రీరాములు సర్కిల్ దగ్గర నీటిలో నిలబడి ఆందోళన నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కార్యదర్శి షరీఫ్ మాట్లాడుతూ నీటిపారుదల అధికారులు, మున్సిపల్ అధికారుల అతి జాగ్రత్త, నిర్లక్ష్యం కారణంగానే గత రెండు రోజులుగ మున్సిపాలిటీలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆరోపించారు. అక్టోబర్ నెలలో వర్షాలు వస్తాయని తెలిసి కూడ ఎర్ర చెరువును పూర్తిగా నింపడం సరికాదని ఈ కారణంగానే ఆదివారం కురిసిన భారీ వర్షం కారణంగ ఎగువ ప్రాంతాల నుండి వచ్చిన నీరు ఎర్ర చెరువులో కలిసి టౌన్ లోని రోడ్లను ముంచేత్తాయని వర్షపు నీరు వెళ్లడానికి సరైన కాలువలు లేకపోవడం ఉన్న కాలువలు ఆక్రమణకు గురై కుంచించుకు పోయిన కారణంగానే పెద్ద మొత్తంలో నీరు రోడ్లమీది కొచ్చాయని, రోడ్ల మీదికి వచ్చిన నీటిని వెను వెంటనే కాలువల ద్వారా పంపాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని. అంతిమంగా రైతులు వాహనదారులు సాధారణ ప్రజలు చిరు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారు ఆవేదన వెలిబుచ్చారు. రోజు రోజుకు అభివృద్ధి చెందాల్సిన మైదుకూరు ఇలా వర్షం వచ్చిన ప్రతిసారి చెరువులను తలపిస్తుందని సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకొని సకాలంలో ఆక్రమణదారుల మీద చర్యలు చేపట్టాలని మురుగు కాలువలను పూడికలు తీయాలని రెండు రోజులుగా పట్టణంలో ప్రవహిస్తున్న మురుగునీరు కారణంగా అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు అంటూ వ్యాధులు వ్యాప్తి చెంద కుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గురయ్యా నాయకులు జహంగీర్ భాష,హుస్సేన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె పంచాయతీ సెంటర్లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ వి.ఎస్. ముక్తియార్,కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి,లింగాపురం ఏజిఆర్ బ్యాంకు చైర్మన్ సిద్ధారెడ్డి నాగముని రెడ్డి,ఇ. వి. సుధాకర్ రెడ్డి,టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి,కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి,నాయకులు,వాల్మీకి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల టాపర్గా నిలిచిన విద్యార్థినికి ఆర్థిక సాయం..



**దొర్నిపాడు అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** దొర్నిపాడు మండలం భాగ్యనగరం గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో గత ఏడాది జరిగిన ఎస్ఎస్ఎస్సి పరీక్షలలో పాఠశాల టాపర్గా నిలిచిన ఏం వరలక్ష్మి అనే విద్యార్థినికి మంగళవారం వినూత్న ఆగ్రోటెక్ ఎల్.ఎల్. పి సంస్థ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కంపెనీ డీజీఎం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. స్కూల్ టాపర్ గా నిలిచిన వరలక్ష్మికి అభినందనలు తెలిపారు. అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థికి ఆర్థిక సహాయం అందిస్తామని గతంలో మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈరోజు పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో చిన్నారికి ఈ ఆర్థిక సహాయం అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏ. ఎస్. ఎం పట్నం మోహన్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలు ఆదిలక్ష్మి, ఉపాధ్యాయులు నాగరాజు, లక్ష్మీ ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఫారెస్ట్ అధికారులు



**రుద్రవరం అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** మానవుని మనుగడకు అడవులు ఆధారమని చలమ రేంజి పెద్ద కంబ లూరు సెక్షన్ ఆఫీసర్ కిషోర్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీన, ఎన్ ఎస్ టి ఆర్ నంద్యాల, సబ్ డీఎఫ్ఓ శ్రీనివాస్ రెడ్డి, చలమరేంజ్ ఆఫీసర్ ఉదయ దీ ప్ ఆదేశాల మేరకు వన్యప్రాణుల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా అక్టోబర్ 2 నుంచి 8 వ తేదీ వరకు కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. చెలమ రేంజ్ రుద్రవరం మండలం లోనీ మహాదేవపురం, ఎల్లా వత్తుల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, పోటీలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశామన్నారు. అలాగే అడవికి దగ్గర్లో గ్రామ ప్రజలకు ప్రసంగాల, పోస్టర్ల ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అటవీ మరియు వన్యప్రాణుల చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు, అడవులు మరియు వన్యప్రాణుల ప్రాధాన్యత గురించి మరియు మానవుని మనుగడ కోసం అడవులు, వన్యప్రాణులు చాలా అవసరమని విద్యార్థిని విద్యార్థులతో గ్రామ ప్రజలతో ర్యాలీ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్లు రామారావు, నాగప్ప పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

- సత్యనారాయణ




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** సిపిఎం నాయకులు వెంకటేశ్వర్లు మనోహర్ వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చి మతతత్వాన్ని పోషించడం తప్ప ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయడం లేదని వాస్తవాలను చెప్పడంలో బిజెపి ప్రభుత్వం వెనుకబడిందని ప్రజలు కొనుగోలు శక్తి పడిపోయే విధంగా పని చేస్తా ఉందని రాబోయే రోజుల్లో ఆర్థికమంది ఏర్పడుతుందని దాన్ని దృష్టిలో పెట్టుకొని ఈరోజు జీఎస్టీ తగ్గిస్తున్నాను అని చెప్తున్నారు జిఎస్టి పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై తగ్గించాలని డిమాండ్ సిపిఎం పార్టీగా చేస్తున్నాను విలాస వస్తువులైనటువంటి వాటికి జీఎస్టీ తగ్గించాము ప్రజలకు మేలు చేకూరుతుందని అని చెబుతున్నారు అన్నారు కానీ ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేదని ఈ మధ్యకాలంలో నేపాల్ శ్రీలంక దేశాలలో ప్రభుత్వాలపై తిరుగుబాటు మంత్రుల ఇళ్లపై దాడి చేశారు కారణం వేల కోట్లు దోచుకుంటున్నారు మీ సంపద పెరుగుతుంది తప్ప ప్రజల ఆర్థిక పరిస్థితి చిన్న మిన్నమవుతుండడంతో అక్కడ ప్రభుత్వాలను కుల దోచిన సంగతి మనం గమనిస్తున్నాం మనదేశంలో కూడా ఆ పరిస్థితి బీజేపీ ప్రభుత్వం తెచ్చుకోకుండా ప్రజల వైపున పని చేయాలని అన్నారుఈ శిక్షణ తరగతుల్లో సిపిఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు పకీరయ్య, ముంతాజ్, సర్వేశ్వరి, డివైఎఫ్ఐ కార్యదర్శి విశ్వనాథ్, మేరీ బాబు,వెంకటసుబ్బమ్మ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేసిన అడ్వకేట్ ను శిక్షించాలి

**బద్వేల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ గారిపై దాడి. భారత రాజ్యాంగం పైన అని దాడి చేసిన మతోన్మాది అయిన న్యాయవాది రాకేష్ కిషోర్ ని శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్, చంద్రశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చాంద్ బాషా, దళిత ప్రజా సంఘాల నాయకులు జకరయ్య, పిచ్చయ్య, కేశవ, జుట్టు నారాయణ లు మాట్లాడుతూ అత్యున్నత స్థాయికి ఎదిగిన ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి దళిత మేధావి ని బి ఆర్ గవాయ్ గారి ఎదుగుదలను మతోన్మాదులు సహించలేకపోతున్నారని అందులో భాగంగానే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేశారని ఇది భారత ప్రజాస్వామ్యం రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని వారన్నారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైనే ఇలాంటి దుర్మార్గపు దాడులకు పాల్పడుతుంటే ఇక సామాన్య ప్రజా దళితులపై ఏ రక్షణ ఉంటుందో అర్థం చేసుకోవాలని వారన్నారు సుప్రీంకోర్టు సి జె ఐ గవాయి గారిపై దాడి చేసిన 71 ఏళ్ల న్యాయవాది రాకేష్ కిషోర్ వీడు మరో గాడ్సేనా, భారతదేశానికి పాకిస్తాన్ టెర్రరిస్టుల కన్నా చాలా ప్రమాదకరమని తక్షణమే రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు బిజెపి మూడోసారి




అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్ ఆగడాలు ఎక్కువైపోయాయని ఈ దేశంలో ఏం తినాలో ఏ గుడ్డ కట్టాలన్నా ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు నిర్ణయించడం సిగ్గుచేటు అన్నారు స్వాతంత్రం రాకముందు మతోన్మాదులు సనాతన ధర్మం ఎక్కడుందని స్వాతంత్రం కన్నా ముందు దళితులు ముస్లింలు కోసం రాజ్యాంగ హక్కుల కోసం పర్యవేక్షణ కోసం పెద్ద ఎత్తున గుర్తు చేశారు కేంద్రంలోని ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఉన్మాది అయిన రాకేష్ కిషోర్ ను వెనకేసుకొచ్చి న్యాయవ్యవస్థలో వాదించే దానికి లేకుండా సభ్యత్వం రద్దు చేశామని చెప్పడం కంటి చూపు చర్య అని న్యాయమూర్తి బి ఆర్ గవాయి పై దాడి ప్రపంచ దళిత రాజ్యాంగం పై దాడి అని భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు కే, జకరయ్య బి, అనిల్ ఏరియా కమిటీ సభ్యులు రామరాజు, జయరామరాజు, విజయ రావు, మహబూబ్ బాషా, చంద్రపాల్, నారాయణ,శివరాం, సిపిఎం డివైఎఫ్ఐ దళిత ప్రజా సంఘాల నాయకులు చిన్ని, షరీఫ్, నాగేంద్రబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు సిజే రామకృష్ణ గవాయ్ పై దాడి దుర్మార్గం

**అడ్వకేట్ కిషోర్ పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.**
**దళిత ప్రజా సంఘాల డిమాండ్.**

**బద్వేల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ గవాయి పై బూటుతో అడ్వకేట్ కిషోర్ దాడి చేయడం దుర్మార్గమని అలాంటి వారిని కఠినంగా శిక్షించి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు పి చాంద్ భాష లు డిమాండ్ చేశారు మంగళవారం ఉదయం బద్వేల్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రజా సంఘాలు దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భారత రాజ్యాంగంలో అత్యున్నతమైనటు వంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి సహించరాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు అలాగే న్యాయబద్ధంగా ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగపరంగా తీర్పులుస్తున్న సుప్రీంకోర్టు సీజేపై దాడి చేసి బెదిరించే ధోరణి చేయడం వారి అవేకానికి నిదర్శమని వారు తెలిపారు బెదిరింపులతో భయం సృష్టించడంలో మూర?త్వమని వారన్నారు ఇలాంటివి భారత రాజ్యాంగ అమలులో ఉన్న భారతదేశంలో సాధ్యం కాదని తెలిపారు ఇలాంటి పరిస్థితులలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత స్పష్టంగా ఉందని తెలిపారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే దాడికి ప్రయత్నం చేసిన వారిపై సమయనం పాటించటం దానికి



నిదర్శమని తెలిపారు ఇలాంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆ విధంగా ఉండడం గొప్పతనమని కొనియాడారు కనుక దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తక్షణమే అరెస్టు చేయాలని లేనిపక్షంలో ఆందోళన పెద్ద ఎత్తున చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్షులు ఎస్కే మస్తాన్ షరీఫ్ వృత్తిదారుల నాయకులు గంప సుబ్బరాయుడు దళిత నాయకులు కేశవయ్య పిచ్చయ్య శికామణి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కోండ్రుకోట ఆర్ అండ్ ఆర్ కాలనీ లో పెరటి తోటలు కె.వి.కె కూరగాయలు విత్తనాలు పంపిణీ...

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** డా. వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధర్యంలో పోలవరం మండలం కోండ్రుకోట ఆర్ అండ్ ఆర్ కాలనీ మరియు సాగిపాడు గ్రామములో 186 కుటుంబాల వార్కి కృషి విజ్ఞాన కేంద్రం, తాడేపల్లిగూడెం వారి సౌజన్యంతో, స్థానిక ఐ టి డి ఎస్ సంస్థ వారి సహకారముతో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త డా.రేఖ ముఖ్య అతిధిగా విచ్చేసి కోండ్రుకోట ఆర్ అండ్ ఆర్ కాలనీలో పెరటి తోటలు కూరగాయల విత్తనాలు 10 రకాలు అయిన కూరగాయల విత్తనాలు 186 కుటుంబాల వార్కి పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ విత్తనాలు న్యూఢిల్లీ నుండి మేము ప్రత్యేకంగా తెప్పించినట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత్త బి.పెదబాబు భూమి సాయిల్ టెస్ట్ లు చేయించాలి అని చెప్పారు, వీటి నమూనా ప్రకారం మందులు పిచికారి చేయాలి



అని ఆయన అన్నారు. శాస్త్రవేత్తడా. ఎ. దేవి వరప్రసాద్ రెడ్డి మీ గ్రామము లో 800 వందల నాటు కోళ్ళు పంపిణీ చేశాము, మట్టి వాటి సస్య రక్షణ గురించి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఐటీడీఎస్ సంస్థ డైరెక్టర్ అధ్యక్షతన జరిగింది. కె.వి.కె వారు మన గ్రామాలను దత్తత తీసుకొని మన నిర్వాసితులకు ఆర్థికం పెరగడానికి దోహద పడతున్నందుకు



కె.వి.కె వార్కి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు,బొత్త ముక్కయ్య, గంగు, రామలక్ష్మి దేవి, మిడియం. కన్నపరాజు దొర, సున్నం. రాజేష్, తామరాజు, మిడియం. సూర్యకాంతం, మూలెం, కుమారి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం

ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** జీఎస్టీ పన్నులు తగ్గింపుపై మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు అధ్యక్షతన మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు మాట్లాడుతూ. ..8వ, 9వ మరియు 10వ తరగతుల పాఠశాలల్లో పెయింటింగ్ మరియు వ్యాస రచన కోసం జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే జీఎస్టీ సంస్కరణలు దేశ చరిత్రలో నూతన అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. నాలుగు స్లాబులుగా ఉండే జిఎస్టిని కేంద్రం రెండు స్లాబులుగా సంస్కరించిందని, నిత్యవసర వస్తువులు, మందులపై జీరో శాతం జిఎస్టి అమల్లోకి తెచ్చిందన్నారు. రైతులకు మేలు చేసే పరికరాలపై 8 నుంచి 5 శాతానికి తగ్గించారన్నారు. సులభతరమైన జీఎస్టీ వ్యవసాయ యంత్రాలపై 12 శాతం ఉన్న జీఎస్టీ ను 5 శాతానికి తగ్గించడం, ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ గిఫ్ట్ గా అభివర్ణించారు. చిరు వ్యాపారులకు, వ్యవసాయ, విద్యా రంగాలకు మేలు జరిగేలా జిఎస్టి తగ్గించారని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, మరియు ఎంఈఓ సత్యనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీలను అర కొర అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే




**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మంగళవారం స్థానిక ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కష్టాన్ని గుర్తించి వారికి నిజంగా సహాయం చేసింది కేవలం జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అని, ఆయన వాహన మిత్ర పేరుతో గత ప్రభుత్వంలో దాదాపు 13 లక్షల మందికి 10,000 సంవత్సరానికి అందించారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పేరుతో ఆటోవాలాల పొట్ట కొట్టడంతో పాటు ప్రస్తుతం కేవలం 3 లేదా 4 లక్షల మందికి మాత్రమే 15,000 రూపాయల ఆటో డ్రైవర్ల సేవలో పథకం అమలు చేసిందని విమర్శించారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో దాదాపు 8000 ఆటో డ్రైవర్లు వుంటే వివిధ రకాల సాకులతో కేవలం 1562 మందికే అమలు కావడం బాధాకరమన్నారు. కేవలం కాకీ చొక్కా దరిస్తే కార్మికులు కాలేరని, వారి కష్టాన్ని శ్రమను గుర్తించాలన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పిన హామీలన్నీ అరకొర గానే అమలు చేశారని, కేవలం ఒక మొలకల చెరువు మద్యం పరిశ్రమ మాత్రమే నిజాయితీగా తెచ్చారని విమర్శించారు. చంద్రబాబు గెలుపుకు పంచ సూత్రాలు వెన్నుపోటు, పొత్తు, కులం, అబద్దాలు, ఎల్లో మీడియా అని విమర్శించారు. జగన్ లా నిజాయితీగా హామీలు అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ వైసీపీ అధ్యక్షుడు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, బలిమిడి విజయలక్ష్మీ, నాయకులు రవి, గజ్జల కళావతి తదితరులు పాల్గొన్నారు.

## హాట్స్పాట్ ప్రాంతాల్లో శక్తి యాప్ అవ గాహన

**ఇంజినీరింగ్ కాలేజ్ వద్ద మహిళా భద్రత పట్ల కట్టుదిట్టమైన చర్యలు**

బాపట్ల అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలోని ఇంజినీరింగ్ కాలేజ్ మరియు సమీప పాఠశాలల పరిసర ప్రాంతాలను శక్తి యాప్ హెడ్క్వార్టర్ టీం పరిశీలించింది. మహిళా భద్రత దృష్ట్యా హాట్స్పాట్ ప్రాంతాలుగా గుర్తించిన ప్రదేశాల్లో ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, ఎస్ఐ అనిత మరియు ఆమె శక్తి బృందం సుదీర్ఘంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థినులకు శక్తి యాప్ వినియోగం, అత్యవసర సమయంలో దాని ప్రాధాన్యం, మరియు మహిళల భద్రతకు అందుబాటులో ఉన్న పోలీసు సేవలపై అవగాహన కల్పించారు. కాలేజ్ ప్రాంగణం, బస్స్టాప్లు, రోడ్ల వద్ద సెక్యూరిటీ ఏర్పాటు, సీసీ కెమెరా ఫంక్షనింగ్ వంటి అంశాలను కూడా బృందం సమీక్షించింది.జిల్లాలో ప్రతి యువతి సురక్షితంగా ఉండాలన్న లక్ష్యంతో, శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతాయని సిఐ శ్రీనివాసరావు తెలిపారు.



## పారిశుద్ధ కార్మికులను సన్మానించిన (చిలకల)



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..**పామిడి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి స్వచ్ఛ అవార్డును సాధించి పెట్టిన పారిశుద్ధ కార్మికులను ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ప్రధాన సభ్యుడు,భగీరథ సంఘం మండల అధ్యక్షులు చిలకల రాజగోపాల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామిడి ప్రభుత్వ ఆసుపత్రి శరవేగంగా అభివృద్ధి చెందుటకు ప్రధాన కారకులైన గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం,మరియు ఆయన తనయుడు యువనేత గుత్తి పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ యొక్క ఆదేశాలు సలహాలు మేరకు ఆసుపత్రికి ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ అవార్డు సాధించిన పారిశుద్ధకార్మికుల సిబ్బందికి శాలువా పూలమాలతో ఆసుపత్రి వైద్యాధికారులు సమక్షంలో సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు అస్పత్రి అభివృద్ధి ప్రధాన కమిటీ సభ్యుడు చిలకల రాజగోపాల్ అభినందించారు. అందరు ఐకమత్యంగా పనిచేస్తే ఏ విజయం అయినా సాధించవచ్చునని ఈ స్వచ్ఛ అవార్డు నిరూపితం అయుందని అస్పత్రి వైద్యాధికారి శివకార్తీక్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా అస్పత్రి సిబ్బంది కేక్ కట్ చేసి ఆనందాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాదర్, శివ జ్యోతి స్టాఫ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు సరికాదు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి........సుప్రీం కోర్ట్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

# ఏకలవ్య బృందం దాతృత్వం

- మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం
- కమిటీ సభ్యులతో కలిసి రూ. 36 వేలు అందజేసిన డి. ఏ. ఓ గేదెల మోహన్ రావు , మాజీ పారామిలటరీ గొర్లె సత్యారావు



**గార , ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా ఏకలవ్య బృందం కమిటీ తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతునా ఎందరికో ఆర్థిక చేయూతని అందిస్తున్నారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం జిల్లా గార మండలం రామచంద్రపుర అగ్రహారం వాస్తవ్యులు గేదెల గొరేష్ గత కొన్నిరోజులుగా మూత్రపిండాల ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్నారు. శ్రీకాకుళం కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఆదివారం నాడు డిచార్జ్ అయ్యారు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా ఏకలవ్యబృందం కమిటీ ద్వారా ఆర్థికముగా చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. కమిటీ సభ్యులతో కలిసి డి. ఏ. ఓ గేదెల మోహన్ రావు ,మాజీ పారామిలటరీ గొర్లె సత్యారావు , పొందూరు నుండి వారి గ్రామానికి వెళ్ళి బాధితుని కుటుంబానికి 36 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు..ఈ సందర్భంగా గొర్లె సత్యారావు మాట్లాడుతూ బాధితుడు త్వరగా కోలుకోవాలని శ్రీకాకుళం జిల్లా ఏకలవ్య బృందం కమిటీ తరుపున కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ బృందం ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని , మరెన్నో భవిష్యత్ లో చేపడతామని పేర్కొన్నారు.

# గ్రామ దేవత ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలి





- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం
- తొగరాంలో వైభవంగా గ్రామ దేవత ఉత్సవాలు
- మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం , తొగరాం సర్పంచ్ వాణీ సీతారాం దంపతుల ఆధ్వర్యంలో కన్నుల పండువుగా ఉత్సవాలు
- కార్యక్రమంలో పాల్గొని ఆదిత్యాన్ని స్వీకరించిన మాజీ మంత్రులు , మాజీ ఎమ్మెల్యేలు ,ముఖ్య నాయకులు

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** ఆమదాలవలస మండలం తొగరాం గ్రామంలో మాజీ స్పీకర్ , వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, గ్రామ సర్పంచ్ తమ్మినేని వాణి సీతారాం దంపతుల ఆధ్వర్యంలో గ్రామ దేవత ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి.తమ్మినేని సీతారాం దంపతులు ,యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్,తన సతీమణి మాధురి దంపతులు కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తమ్మినేని కుటుంబ సభ్యుల పిలుపుమేరకు వైసీపీ పార్టీకి చెందిన వివిధ హోదాల్లో గల నాయకులు కార్యక్రమంలో పాల్గొని గ్రామ దేవతను దర్శించుకున్నారు. మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు , పాల వలస విక్రాంత్ , జిల్లా పరిషత్ చైర్మెన్ పిరియా విజయ , మాజీ ఎమ్మెల్యేలు రెడ్డి శాంతి , గొర్లె కిరణ్ కుమార్ , వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దుంపల రామారావు ( లక్ష్మణ రావు ) , వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు ,గుమ్మడి రాంబాబు ,రిటైర్డ్ ఆర్. ఐ.ఓ దుంపల శ్యామల రావు ,పొందూరు జెడ్పీటీసీ లోలుగు కాంతారావు , ప్రముఖ వైద్య నిపుణులు దానేటి శ్రీధర్ , జామి వెంకట రమణ( జెవీఆర్ ) , ఏ.ఎం.సి మాజీ చైర్మెన్ బాడాన సునీల్ , ఉప ఎంపీపీ ప్రతినిధి వండాన వెంకట రావు ,హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ మెంబర్ అల్లంశెట్టి గిరి , మాజీ బూత్ కమిటీ కన్వీనర్ బాడాన కృష్ణ , ఏ.ఎం.సి మాజీ డైరెక్టర్ సింగూరూ తేజ, మాజీ ఎంపీటీసీ సింగూరు సూర్యనారాయణ ,వివిధ హోదాల్లో గల ముఖ్య నాయకులు , జడ్పీటీసీలు, సర్పంచ్లు తదితరులు పాల్గొని తమ్మినేని ఆతిధ్యాన్ని స్వీకరించారు.

## ఆదర్శ పాఠశాల మరియు కళాశాల నందు జి.ఎస్. టి పైన అవగాహన సదస్సు..




**రుద్రవరం అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్లో "సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అవగాహన సదస్సు ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు అధ్యక్షత వహించగా, కామర్స్ ఉపాధ్యాయిని లక్ష్మీ ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల్లో పన్నుల ప్రాముఖ్యత, జీఎస్టీ ఉపయోగాలు, దేశ ఆర్థికాభివృద్ధిలో దాని పాత్రపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు, డ్రాయింగ్ పోటీలు, అలాగే అవగాహన ర్యాలీను నిర్వహించారు.విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "జీఎస్టీ వంటి పన్ను విధానాల పట్ల విద్యార్థుల్లో అవగాహన పెరగడం అవసరం. భవిష్యత్తులో వారు బాధ్యత గల పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయి" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి

**వాల్మీకి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరులు**



**గుంతకల్లు అక్టోబరు 7 (ప్రజా జ్యోతి):** పరమ పవిత్రమైన రామాయణాన్ని ప్రపంచానికి వరంగా అందించడంతో పాటు సామరస్యం,ప్రేమ,త్యాగం, అభివృద్ధి ఆధారిత పాలనను ప్రపంచ వ్యాప్తంగా చాటుతూ అందరి అభిమానాన్ని మహర్షి వాల్మీకీ చూరగొన్నారని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా పట్టణంలోని వాల్మీకి సర్కిల్లో నిర్వహించిన వాల్మీకి జయంతి ఉత్సవాలలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మరియు వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలలో పాల్గొని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ మానవతా విలువలను,ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని,అటువంటి గొప్ప కావ్యాన్న రచించిన మహర్షి వాల్మీకికి ఎన్నో యుగాలు గుర్తుపెట్టుకోవాల్సిన ఒక మహానుభావుడు అని, ఆయన కేవలం ఒక కులానికి మాత్రమే దేవుడు కాదని అన్ని కులాలకు అన్ని మతాలకు సంబంధించినటువంటి మహోన్నతమైన వ్యక్తి మన వాల్మీకి మహర్షి అని ఆయన చరిత్ర కొన్ని యుగాలుగా నిలిచి ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం వాల్మీకి సోదరులు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి,మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బివిస్ కృష్ణారెడ్డి,తలారి.ముస్తానప్ప, ముక్కన్న గారి గుణశేఖర్, మాచర్ల ఎల్లప్ప,చాముండేశ్వ ర,సూర్యనారాయణ,మరియుకూటమి నాయకులు, కార్యకర్త లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ కె పి కళాశాలలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి



**గుంతకల్లు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు మంగళవారం వాల్మీకి మహర్షి జన్మదిన వేడుకలు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను మరియు ఆయన వ్రాసిన వాల్మీకి రామాయణం గురించి అందులోని అంశాల లో ముఖ్యంగా శ్రీరామచంద్రు డు మరియు వారి అన్నదమ్ము ల అనుబంధము గురించి వివరించారు.పూజింతం రామ రామేతి మధురం మధురాక్షరం ఆరుహ్యా కవితా శాఖావందే వాల్మీకి కోకిల అను శ్లోకము గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్. నారాయణ,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రవి శంకర శర్మ, కళాశాల అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందము ,విద్యార్థులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిఎస్టి 2.0 వారోత్సవాలు




**గుంతకల్లు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):**స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపతి) లో ఈరోజు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు కళాశాల విద్యా డైరెక్టర్ వారి ఆదేశాల ప్రకారం జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే అంశముపై కళాశాలలోని వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపల్ డా. ఏ. లక్ష్మయ్య మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 రూపంలో సరళతరం చేసిన పన్నుల విధానంతో పేద మధ్యతరగతి వర్గం వారికి అనేక లాభాలు ఉన్నాయం టూ,ప్రస్తుతం తగ్గినయి పన్ను విధానము ద్వారా ప్రజలు తమ ఆదాయాన్ని పొదుపు చేసుకోవడమే కాకుండా ఆ పొదుపును ఇతర మార్గాల ద్వారా అభివృద్ధికై వినియోగిం చుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కామర్స్ అధ్యాపకులైన అల్తాఫ్ మరియు కే రాజశేఖర్ లు విద్యార్థులకు ఈ జీఎస్టీ ను సులభతర పద్ధతి ద్వారా అవగాహనను కల్పించడం జరిగింది. తదుపరి విద్యార్థు లకు వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు మొదటి మరియు ద్వితీయ బహుమ తులను 19 వ తేదీన జరిగే ముగింపు వారోత్సవాల్లో ప్రధానం చేస్తామని తెలియజే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవిశంకర్ శర్మ, ఐకివేసి కోఆర్డినేటర్ జమీల బీబీ, చరిత్ర అధ్యాపకులు డాక్టర్ కే గోపి నాయక్, తెలుగు అధ్యాపకులు డా.బి బాలకృష్ణ మరియు ఇతర సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఆశా వర్కర్స్ కి కనీస వేతనం అమలు చెయ్యాలి



**కుక్కునూరు,ప్రజా జ్యోతి,అక్టోబర్ 7** :ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేసి,పని భారం తగ్గించాలని సిఐటియు మండల కన్వీనర్ యర్నం సాయికిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిఐటియూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కుక్కునూరు, అమరవరం హాస్పిటల్ వద్ద ధర్నా చేసి హాస్పటల్ సిబ్బందికి వినతితిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ, ప్రజలు ఆరోగ్యం కోసం ప్రతి రోజు వాళ్ళ ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకుంటూ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా చాలీ చాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.ఆశా వర్కర్స్ గత 20 సంవత్సరాలుగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని, అధికారంలోకి వచ్చి17 మాసాలైనా ఇచ్చిన హామీని అమలు చేయలేదని, మరణించిన ఆశాలకు మట్టికర్చులు ఇవ్వాలని, నాణ్యమైన ఫోన్స్, యూనిఫాం,రికార్డ్స్,మెడికల్ లీవులు, పండగ సెలవులు, క్యాజువల్ లీవులు ఇవ్వాలని, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ కు ఆశాలుగా మార్పు చేయాలనీ, ఇతర డిమాండ్స్ పరిష్కరించాలని సాయికిరణ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ కార్యదర్శి కాక బాపనమ్మ,అర్థ నాగమణి, సునీత, సరస్వతి, సరోజిని,మిడియం ఆదెమ్మ, రమణ, మార్తమ్మ, కుమారి, స్వర్ణలత, ఈశ్వరమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు జీఎస్టీ 2.0 గురించి అవగాహన కార్యక్రమం



**ఆళ్లగడ్డ అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** వైపిపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల- ఆళ్లగడ్డ నందు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులకు జి ఎస్ టీ 2.0 మీద అవగాహన తరగతులను నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక సిబ్బంది,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులందరూ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి ఆర్డీవో గ్లోరియా




**బాపట్ల అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో అమూల్యమని బాపట్ల ఆర్డీవో శ్రీమతి గ్లోరియా అన్నారు. ఈస్ట్ బాపట్ల గ్రామ సచివాలయంలో మంగళవారం క్లాప్ మిత్రులకు నూతన ఏకరూప దుస్తులు, కొబ్బరి నూనె, సబ్బులు, రక్షణ కిట్లను ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ, పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు అత్యంత విలువైనవి. వారి యోగక్షేమాలు చూసుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈస్ట్ బాపట్ల గ్రామ పంచాయతీ తరపున క్లాప్ మిత్రులకు మరియు పంచాయతీ సిబ్బందికి సంవత్సరం లో రెండు సార్లు యూనిఫాం అందజేయడం, నెలకు రూ.10,000 వేతనం చెల్లించడం అభినందనీయం అని ఆమె ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు, గీత కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తాతా జయప్రకాష్ నారాయణ, బాపట్ల ఎంపీడీఓ బి. బాబురావు, తహశీల్దార్ సలీమా, పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశం, రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి

కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్యార్థులు సమాజంలో జరుగుతున్న మంచి విషయాలను తెలుసుకొని, నేర్చుకొని, ప్రజలకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ తెలిపారు .యద్దపూడి మండలం అనంతవరం గ్రామంలోని జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, దేశం, రాష్ట్ర అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ జిఎస్టీ, సూపర్ సేవింగ్స్ పథకాలపై పూర్తి అవగాహన కలిగి, వాటిని ఇంటి వద్ద, సమాజంలో ఇతరులకు వివరించాలని చెప్పారు .ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ ఫలితాల్లో బాపట్ల జిల్లా రాష్ట్రస్థాయిలో టాప్లో నిలవాలని కలెక్టర్ అధికారులు, ఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిఎస్టీ డిప్యూటీ కమిషనర్ మురళీ కృష్ణ, డి.ఇ.ఓ పురుషోత్తం, ఎస్.ఎస్.ఏ ఏ.పి.ఓ, ఆర్డీవో గ్లోరియా, జిల్లా పర్యాటక అధికారి నాగిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చాగలమర్రి 11వ వార్డులో నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు



పాల్గొన్న రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్సర్ బాషా.........





**చాగలమర్రి , అక్టోబర్ 07(ప్రజా జ్యోతి న్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు టిడిపి రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు యం.ఎస్ అన్సర్ బాషా , 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , జెట్టి కుమార్ ఆధ్వర్యంలో న్యూ బిల్డింగ్స్ కాలనీలో 11వ వార్డ్ లో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చాగలమర్రి పట్టణ 4వ ఎంపిటిసి ఇంచార్జి జెట్టి నాగరాజు , టీడీపీ యువ నాయకుడు జెట్టి కుమార్ , జెట్టి సురేష్ , జెట్టి సాయి , రాజేష్ , పట్టణ అధ్యక్షులు అలాంస గారి మౌలాలి , టౌన్ ఉపాధ్యక్షుడు కామిశెట్టి రమేష్ , టిడిపి పట్టణ జనరల్ సెక్రటరీ కొలిమి అష్రఫ్ , మద్దూరు షబ్బీర్ , గౌస్ మొహిద్దిన్ , హుస్సేన్ సా , టైలర్ ఖాదర్ , ఎస్.పి మాభాష , దాదాపీర్ , బారిక్ చామల్ మినరల్ వాటర్ హుస్సేన్ సా , పార్టీ అభిమానులు , పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై దాడి.

రాజ్యాంగ ప్రజాస్వామ్య మనుగడకే అవమానం
బిజెపి దృష్టిలో పడడం కోసం ఆర్ఎస్ఎస్ కనుసన్నల ఆశీర్వాదాలు ఉంటే ఉన్నత స్థానాన్ని పొందొచ్చని ఆలోచనతో జస్టిస్ గవాయిపై కాలి బూటు విసిరిన లాయర్ న్ని బార్ కౌన్సిల్ నుంచి తొలగించి పట్టా రద్దు చేయాలి
సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ డిమాండ్




**గుంతకల్లు అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజేఐ గవాయ్‌పై దాడి.రాజ్యాంగ ప్రజాస్వామ్య మనుగడకే అవమానం బిజెపి దృష్టిలో పడడం కోసం ఆర్ఎస్ఎస్ కనుసన్నల ఆశీర్వాదాలు ఉంటే ఉన్నత స్థానాన్ని పొందొచ్చని ఆలోచనతో జస్టిస్ గవాయిపై కాలి బూటు విసిరిన లాయర్ న్ని బార్ కౌన్సిల్ నుంచి తొలగించి పట్టా రద్దు చేయాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ డిమాండ్ చేశారు. మంగళవారం గుంతకల్లు సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి జగదీష్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవింద్ ఏఐటీయూసీ జిల్లా నాయకులు మహేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను అవమానపరిచే ఘోర సంఘటనగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన డాడిని రాజ్యాంగం మీద భారత చట్టాల మీద అవగాహన ఉన్నవాళ్లు దేశభక్తి నిజాయితీ ఉన్నవాళ్లు కచ్చితంగా ఖండించాలి.మహాత్మా గాంధీని హత్య చేసిన ముష్కరుడు గాడ్సే కు దేవాలయం కట్టాలని బిజెపి పార్టీ ఎంపీ పార్లమెంటు లో చేసిన ప్రసంగం పైన ఎలాంటి చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకోలేదని అందుకనే మరలా ఈరోజు గవాయి పై పార్లమెంటు లో దాడి చేయడం చాలా బాధాక రమైన విషయం. సనాతన ధర్మం పేరుతో రాజ్యాంగం గురించి భారతదేశ చట్టాల గురించి తెలిసిన గాని కేవలం సనాతన ధర్మాన్ని అడ్డం పెట్టు కొని ఇలాంటి దౌర్జన్యాలో ఆకృత్యాలు చేసిన కేంద్రంలో ఉన్న బిజెపి గాడ్ ఫాదర్ మమ్మల్ని రక్షించగలరని నమ్మకంతోనే ఇలాంటి దౌర్జన్యాలకు పాల్పడుతు న్నారు.కావున ఇలాంటి లాయర్ న్ని వెంటనే బార్ కౌన్సిల్ నుంచి డిస్మిస్ చేయాలి లాయర్ పటా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ...సనాతన హిందూ ధర్మం పేరుతో ఒక మతోన్మాది అడ్వకేట్, సుప్రీం కోర్టు ప్రాంగణంలోనే సీజేఐ గవాయ్‌పై పాదరక్ష విసరడం అత్యంత దారుణం అసలు న్యాయవాది పట్టా అంటేనే రాజ్యాంగాన్ని గౌరవించాలి రాజ్యాంగ చట్టాలను అనుసరించాలి మూఢనమ్మ కాలను కాకుండా ధర్మాలను కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడడం కోసం నిజాయితీ కోసం పనిచేసే వాడు న్యాయవాది అంటారు. సీజేఐ గవాయ్ రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్న న్యాయవేత్త. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తున్న ఆయనపై మతోన్మాదుల దాడి దళితులు, వెనుకబడిన వర్గాలపై ఉన్న ద్వేషానికి ప్రతీక. దేశ ప్రజాస్వామ్య పునాదులను కాపాడే ప్రతి భారత పౌరుడు తోన్మాదితో న్మాది చేసిన పనిని ఖండించవ లసిన అవసరం ఉంది."ఇది దేశ న్యాయవ్యవస్థను అవమా నపరిచిన ఘోర ఘటన. నిందితుడిని ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారించి కఠిన శిక్ష విధించాలి దేశంలో మను ధర్మాన్ని తిరిగి స్థాపించాలన్న కాషాయ శక్తుల కుట్ర కొనసాగు తోంది. చాతుర్వర్ణ వ్యవస్థను బలపరచే ప్రయత్నాలు దేశం లో ప్రతి ప్రభుత్వ శాఖల్లోనూ ఈమధ్య మతోన్మాదులు అధికారులుగా వస్తున్నారని చివరికి ఐఏఎస్ ఐపీఎస్ లలో కూడా మతోన్మాదాలను చూస్తున్నామని ఇప్పుడు రాజ్యాంగాన్ని భారతదేశ చట్టాలను కాపాడవలసిన పవిత్ర సుప్రీం కోర్టులో కూడా వర్ణ వ్యవస్థను చూపిస్తూ ఒక న్యాయవాది కరడు కట్టిన మతోన్మాదుల ఉగ్రవాదుల అత్యున్నత దేశ న్యాయస్థానం లో బహుజన వ్యక్తి సీఐజే గా నిర్వర్తించడం జీర్ణించుకోలేని అగ్రవర్ణ గజ్జి కుక్క తన కాలు లో బూటు విస్తరణమంటే భరతమాతను కించపరిచి నట్లేనని డిమాండ్ చేస్తూ! భారతదేశంలో భారతదేశంలో మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ.వర్ణ వివక్షతను ప్రదర్శించేవాడు ఎంతటి ఉన్నత వ్యక్తినైనా సరే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్,సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, ఏఐటీయూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర, సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు, చిదాంబరం, ప్రజా నాట్యమండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య,ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు అంజి, ఆటో యూనియన్ పట్టణ ఉపాధ్యక్షులు సూర్యనారా యణ, ఏఐవైఎఫ్ నాయకులు నందు, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి రోహిత్, చిన్ని, సిపిఐ శాఖ కార్యదర్శి మధుబాబు, పాత గుంతకల్లు యూనియన్ హమాలీలు, మిల్లు యూనియన్ హమా లీలు, ట్రాన్స్పోర్ట్ యూనియన్ హమాలీలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు శుభ్రతపై అవగాహన కల్పించండి

వైద్యాధికారి విజయ వర్ధన్ రెడ్డి






**బద్వేల్ అక్టోబర్ 7 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రజలకు శుభ్రతపై అవగాహన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవటం వల్లన వ్యాధులకు దూరంగా ఉండవచ్చని తొట్టిగారిపల్లి వైద్యాధికారి విజయవర్ధన్ రెడ్డి అన్నారు. మండలంలోని తొట్టిగారి పల్లె పిహెచ్సిలో మంగళవారం ఆశ మీటింగ్ సిహెచ్ఓ చంద్రావతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో నీరు నిల్వ లేకుండా చేసుకోవాలన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నర్సింహారెడ్డి మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతిరోజు లార్వా, ఫీవర్ ఇంటింటి సర్వేలు నిర్వహించాలన్నారు . లార్వా వల్లనే జ్వరాలు వస్తున్నాయ్ అన్నారు. దోమ పుట్టకూడదు , దోమ కుట్టకూడదు అన్నారు. నీటిని కాచి చల్లార్చి వడగట్టి తాగాలి అన్నారు. డెంగ్యూ మలేరియా చికెన్ గున్యాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిలువ ఉన్నచోట ఆయిల్ బాల్స్, అబెట్ ,బ్లీచింగ్ చల్లాలన్నారు . ప్రతి పాఠశాలలో శుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరుస్తున్నామన్నారు. దోమల నివారణకు దోమతెరలె సంపూర్ణ రక్షణ అన్నారు . వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎటువంటి జ్వరాలు వచ్చిన వెంటనే పీహెచ్సీకి పంపాలని ప్రతినిత్యం ఆరోగ్య సేవలను అందించాలన్నారు .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటమ్మ హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు ఏఎన్ఎంఎస్ ఆశాలు పాల్గొన్నారు.

# నలంద హై స్కూల్ నందు జిఎస్టి తగ్గింపు పై పిల్లలకు అవగాహన కార్యక్రమం

పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో

**లక్కిరెడ్డిపల్లె అక్టోబర్ 7 ,(ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లె లో స్థానికంగా ఉన్నటువంటి నలంద విద్యానికేతన్ హై స్కూల్ నందు పంచాయితీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో జీఎస్టీ తగ్గించడం వలన కొనుగోలు వస్తువులపై తల్లిదండ్రుల అభిప్రాయాలు చుట్టుపక్కల ఉన్న ప్రజల యొక్క అభిప్రాయాలను పిల్లలు వ్యాసం లోనూ, డ్రాయింగ్ తోనూ, స్పీచ్ లోనూ ఎవరైతే బాగా వ్యక్తపరిచారో వారందరికీ బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించారు కొందరు పిల్లలు జీఎస్టీ తగ్గించడం వలన మాకు కావలసినటువంటి బట్టలు సైకిళ్లు, రేట్లు తగ్గాయని అలాగే రైతులకు కావలసిన పనిముట్ల పై జిఎస్టి ఐదు శాతం ఉండడం వలన స్ప్రింక్లర్లు కానీ, ట్రిప్పులు కానీ, ఉద్యాన పంటలు పండించేటటువంటి వారికి ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు జిఎస్టి తగ్గించడం వలన అన్ని రంగాల ప్రజలకు ఖర్చు తగ్గి ఆదాయం పెరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నలందా హైస్కూల్ కరస్పాండెంట్ ఏఎస్ బాలసుబ్రమణ్యం, డైరెక్టర్స్ కె.వి రమణ, ఎం రమణ స్కూలు ఉపాధ్యాయిని



ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు

## వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లులర్పిస్తున్న గ్రామస్తులు.



**రుద్రవరం అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** రుద్రవరం మండల పరిధిలోని చిన్న కంబలూరు గ్రామంలో బోయలు వాల్మీకి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్థానిక చెన్నకేశవ స్వామి గుడిలో వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలో ఊరేగింపును నిర్వహించి గ్రామస్తులకు భోజన సౌకర్యాన్ని కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి గ్రామ కమిటీ సభ్యులు తలారి బుచ్చన్న గారి చంద్ర, తలారి వెంకట్రాముడు, బాల లింగమయ్య, నీరుకట్టు కిట్టు , పలువురు బోయలు, మహిళలు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్లల్లో వెలుగు నింపిన

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశం మేరకు
తక్షణమే నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు
యువ నాయకులు దీన్నేపార్టీ గజేంద్ర రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 7 , (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి దీన్నెపాడు గ్రామం లో బెస్తపల్లి హరిజనవాడలో విద్యుత్తు లేక , మూడు రోజులు గా విద్యుత్తు ట్రాన్స్ఫారం కాలిపోవడంతో దోమలతో, ప్రజలు తీవ్ర ,ఇబ్బందులు పడుతుంటే ప్రత్యేక చొరవ తీసుకొని నూతన ట్రాన్స్ఫారాన్ని తీసుకొని వచ్చి , దళితుల ఇళ్లల్లో వెలుగును నింపిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డికి దళితుల చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులకు గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ మా నాయకులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు దళితులు అంటే ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని , దళితుల సమస్య మా సమస్యగా భావించి, దగ్గరుండి నూతన ట్రాన్స్ఫారానీ బిగిస్తూ , భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోనంపేట మాజీ సర్పంచ్ కొండ ప్రసాద్ రెడ్డి, రవీంద్ర, అంజి, రాంబాబు, వాసు, ఓబులేసు, మోహన్ బాబు, నాగరాజా, చిన్న పేరయ్య, రామచంద్ర, బాబు, రఘురామ, ఈశ్వరయ్య, రెడ్డయ్య, ఆంధ్రప్రదేశ్, రమేష్ , కార్తీక్, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ర పీఠంపై ఉన్నా... దళితులపై మతోన్మాదుల దాడి

– ప్రజా సంఘాలు



**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** గుడుల పేరుతో దేశంలో జరుగుతున్న హింసలను ఆపకపోతే దేశం క్లిష్ట పరిస్థితులలోకి వెళ్ళే ప్రమాదం ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మాల మహానాడు రామాజీ వర్గం ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు పట్టణం లోని పాత బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జి బిఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ చెప్పు విసరడం గర్హనీయం అన్నారు. గుడుల పేరుతో జరుగుతున్న హింసలను ఆపకపోతే రేపటి దేశ యువకుల మధ్య లేనిపోని అపార్థాలకు కారణభూతులు అవుతారని హెచ్చరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం గా ఉన్న మన భారత దేశంలో ఇటువంటి మతపరమైన అంశాలు లేవనేత్తడం సరికాదన్నారు. సనాతన ధర్మం పేరిట జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం అధ్యక్షుడు కొత్తపల్లి యల్లయ్య, మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్, ప్రగతి శీల కార్మిక సమాఖ్య రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన శ్రీను, ఎంఆర్పిఎస్ ఉసురుపాటి బ్రంహ్మయ్య వర్గం గడ్డం నరసింహులు,మాల మహానాడు రామోజీవర్గం రాయలసీమ జనరల్ సెక్రెటరీ సుద్దపల్లి అరుణ్ కుమార్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, జిల్లా అధ్యక్షుడు సంగటి పుల్లయ్య, జిల్లా యువజన అధ్యక్షుడు అక్కిరాజు రామారావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాత్రి లక్షుమయ్య, పందిటి మోహన్, నాగేంద్ర, బిఎస్పి వీర, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమీక్షా సమావేశాల్లో మురళిరాజు పాల్గొనడం



**కాకినాడ అక్టోబర్ 7 ప్రజా జ్యోతి జిల్లా స్టాంప్ రిపోర్టర్** తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశాల్లో ముదునూరి మురళీకృష్ణం రాజు (ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు) పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళిరాజు పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పలు పార్టీ వ్యవహారాలపై, ప్రజా సమస్యల పరిష్కార చర్యలపై చర్చించారు. సమీక్షా సమావేశంలో మాజీ మంత్రి, కాకినాడ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ దాడిశెట్టి రాజా ఇతర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కూడా పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపాలి.





**పోదూరు, అక్టోబర్ 7,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ తీసుకోవాలని పోదూరు మండల విద్యాశాఖాధికారి-2 జీ. వి. సూర్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోదూరు మండలం లో మంగళవారం పాఠశాలల సాధారణ సందర్శనలో భాగంగా మంగళవారం చింతలగరువులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలని ఆకస్మికంగా సందర్శించారు. తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన తీరును, విద్యార్థుల హాజరుని, పాఠశాల మధ్యాహ్న భోజన పథకం అమలుతీరుని పరిశీలించారు. ఆయన విద్యార్థులతో కలిసి భోజనాన్ని రుచి చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యసనంలో వెనుకబడిన విద్యార్థుల పట్ల మరింత శ్రద్ధ చూపాలని, నూరుశాతం విద్యార్థుల హాజరుకి కృషి చేయాలని,ప్రతి రోజూ ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొల్లాబత్తుల సూర్య కుమార్, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు పాల్గొన్నారు.

# పోలీసుల వేగవంతమైన దర్యాప్తు ఫలితం ఫోక్సో కోర్టు కఠిన శిక్ష

## రెండు సంవత్సరాల బాలికపై అత్యాచారం

## నిందితుడికి 20 సంవత్సరాల కఠిన శిక్ష

**బాపట్ల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రెండు సంవత్సరాల మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు 12,000 వేల రూపాయల జరిమానా విధిస్తూ ప్రత్యేక ఒంగోలు ఫోక్సో కోర్టు న్యాయమూర్తి కె. శైలజ మంగళవారం తీర్పు వెలువరించారు. అలాగే బాధిత బాలికకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని కూడా కోర్టు ఆదేశించింది.ఈ ఘటన 2021 జనవరి 1న బాపట్ల జిల్లా మేదరమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అదే ప్రాంతానికి చెందిన నిందితుడు గురజాల మహేష్ (28) బాలికపై దారుణానికి పాల్పడినట్లు తేలింది. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.దర్యాప్తు అధికారి అప్పటి మహిళా డీఎస్పీ ఎం. ధనుంజయుడు ఆధ్వర్యంలో పోలీసులు భౌతిక సాక్ష్యాలు సేకరించి, వేగంగా చార్జ్‌షీట్ దాఖలు చేశారు. బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పర్యవేక్షణలో చీరాల డీఎస్పీ ఎం.డి. మోయిన్, అద్దంకి సీఐ డి. మల్లికార్జునరావు, ఎస్ఐ షేక్ మహమ్మద్ రఫీ తదితరులు కేసు విచారణను సమర్థవంతంగా నడిపారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. శ్రీనివాసరావు కోర్టులో వాదనలు వినిపించగా, తగిన సాక్ష్యాలతో నిందితుడి నేరాన్ని నిరూపించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని హెచ్చరించారు. వేగవంతమైన దర్యాప్తు, ట్రయల్ వల్లే ఈ తీర్పు సాధ్యమైందని తెలిపారు. కోర్టులో శిక్షలు పడటం ద్వారానే బాధితులకు నిజమైన న్యాయం లభిస్తుందని



పేర్కొన్నారు.నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్ట్ మానిటరింగ్ సిబ్బంది, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# లక్కిరెడ్డిపల్లిలో నూతన రైతు బజార్ కోసం ప్రభుత్వ స్థలం పరిశీలన






రానున్న రోజుల్లో లక్కిరెడ్డిపల్లి రూపు రేఖలు మారుస్తాం

రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు

మండిపల్లి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్

**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 7,( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి లో ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో నూతన రైతు బజారుకు శ్రీకారం చుట్టుతూ, ప్రభుత్వ స్థలము పరిశీలన చేస్తున్న మంత్రి సోదరు మండిపల్లి డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డ్ నందు మొదటిసారి ఎటువంటి రుసుము చెల్లించకుండా సంత ఏర్పాటు చేసి ప్రజలు మన్ననలు పొందారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫినాయక్ ఆధ్వర్యంలో జరిపించడం జరిగింది. ఈ సందర్భంగా మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ లక్కిరెడ్డి పల్లెలో రైతులుకు అనుకూలంగా జీవాల సంత , కూరగాయలు మార్కెట్ ఏర్పాటు చేసిన ప్రజలకు న్యాయమైన ధరలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ ను సందర్భంగా కోరారు. అనంతరం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి డాక్టర్ షఫీ నాయక్ దృశ్యాలతో , పెద్ద పూలమాలతో, సన్మానించారు. ఈ కార్యక్రమంలో బూత్ నెంబర్ మల్లికార్జున నాయుడు, గంట వెంకటకృష్ణ , రిజ్వాన్, తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్ కార్యాలయం నందు ఆర్ ఓ ఆర్ రికార్డులు మాయం.

**శిరివెళ్ల అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** విచారణకు తహసిల్దార్ ఆదేశం శిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామ పరిధిలో ఆర్ ఓ ఆర్ రెవెన్యూ రికార్డులు మాయం అయినట్లు తాసిల్దార్ విజయశ్రీ కి మంగళవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 50 మరియు 51 సర్వే నెంబర్లలోని పొలం యజమానుల వివరాలు భూమి వివరాలకు సంబంధించిన ఆర్ఓఆర్ రికార్డులు మాయం చేశారని ఫిర్యాదు అందడంతో తాసిల్దార్ విజయ శ్రీ డిప్యూటీ తాసిల్దార్ కుమార్ మండల సర్వేయర్ మల్లయ్యకు గ్రామ విఆర్ఓ తదితర అధికారులను విచారణకు ఆదేశించారు. విచారణ నిమిత్తం కామినేనిపల్లె గ్రామంలోని సచివాలయ భవనంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించగా అధికారులు నివ్వేరపోయారు. రెండు సర్వే నెంబర్లు కనిపించలేదని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా అసలు విషయం బట్టబయలు అయింది. కేవలం 1 నుండి 51 వరకు సర్వే నెంబర్ల వివరాలు ఉన్న ఆర్ఓఆర్ లో పేజీలు మాయం అయ్యాయని అధికారులు స్పష్టం చేశారు. రెండు సర్వే నెంబర్లు మాత్రమే కనిపించలేదని అనుకుంటే తీరా 1 నుంచి 51 వరకు సర్వే నెంబర్లు గల పేజీలు కనిపించడం లేదని మాయం అయ్యాయని గ్రామస్తులు విస్మయం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్ఓఆర్ రికార్డులు 1 నుండి 51 వరకు రీసర్వే నిమిత్తం విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు అప్పగించినట్లు డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్ మరియు మండల సర్వేయర్ మల్లయ్య పేర్కొన్నారు. విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే రీ సర్వే పూర్తి చేశారా లేక రికార్డులు ఎక్కడ ఉన్నాయన్నది ఏం చేశారు ఒకవేళ రికార్డులు మొదటి నుంచి లేకపోతే తన పైస్థాయి అధికారులకు షరీఫ్ ఎందుకు సమాచారం ఇవ్వలేకపోయారని కామినేని పల్లె గ్రామస్తులు ప్రశ్నించారు. కామినేని పల్లె గ్రామ పరిధిలోగల 1 నుంచి 51 సర్వే నెంబర్లు రీ సర్వేలో భాగంగా బాధ్యత తీసుకున్న సర్వేయర్ షరీఫ్ ఆ పేజీలు ఎక్కడ ఉన్నాయో ఎలా మాయమయ్యాయో సమాధానం చెప్పాల్సి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే సర్వే చేశారా అని రికార్డులు మాయం అయిన సంఘటనపై షరీఫ్ ను సంజయిసి కోరి అధికారులు



సమాధానం చెప్పాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. 200 సంవత్సరాల కు పైగా భారతదేశాన్ని ఏలిన బ్రిటిష్ పాలకులు రెవెన్యూ రికార్డులను సర్వే చేసి భద్రపరిచి మనకు అప్పగించారే గాని వారు ఏనాడు భూములకు సంబంధించిన రికార్డులు మాయం చేయలేదని నేడు ఎలా మాయం అయ్యాయో కనుగొని అందుకు కారణమైన వారిపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.

## నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు



**రుద్రవరం అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** కూటమి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరుగుతుందని టిడిపి నాయకులు బొప్ప యువరాజు అన్నారు. మంగళవారంకూటమి ప్రభుత్వము మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే పేదలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పథకాలను ప్రభుత్వము అమలు చేస్తుందన్నారు. ఈ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లక్ష్మీనరసింహుడు, శెట్టి పెద్దన్న రెడ్డిపల్లిమహానంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడి కోటిబాబుకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు.




**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** మండల కేంద్రమైన కిర్లంపూడి గ్రామాని కి చెందిన వైజాగ్ సిటీలో ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ హెూంగార్డ్స్ గా విధులు నిర్వహి స్తున్న దాడి కోటేశ్వర బాబుకు అరుదైన అవార్డు లభించింది. గత 25 సంవత్సరా లుగా సామాజిక సేవా దృక్పథంతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పనిచేసిన హైదరాబాద్, తిరుమల తిరుపతి దేవస్థానం, శ్రీకాకుళం పట్టణం, అనకాపల్లి, గాజువాక, ప్రాంతాలలో బాధ్యత గల పోలీసు అధికారిగా విధులు నిర్వహించడమే కాకుండా, మిగిలిన సమయాలలో తనదైన శైలిలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా గుర్తించి ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అయిన డే స్ప్రింగ్ థిలాజికల్ యూనివర్సిటీ యు.ఎస్.ఎ డల్లాస్ ప్రతినిధుల సమక్షంలో హైదరాబాదు నగరంలో దాడి కోటేశ్వరబాబుకు గౌరవ డాక్టరేట్ ఇచ్చి సత్కరించారు. వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో అత్యున్నత సేవలు అందించిన వారికి ఈ అవార్డు ప్రధానం చేస్తారు. కిర్లంపూడి గ్రామానికి చెందిన దాడి కోటేశ్వరబాబుకు గౌరవ డాక్టరేట్ రావడం పట్ల రాజకీయాలకు అతీతంగా పలువురు ప్రజాప్రతితులు, దాడి కోటేశ్వరబాబు శ్రేయోభిలాషులు అభినందనలు తెలియచేస్తున్నారు.

## ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జిఎస్టి 2.0 ఇంటింటి ప్రచారం



**అన్నవరం అక్టోబర్ 7 ప్రజా జ్యోతి రిపోర్టర్ బిఎస్వి ప్రసాద్** కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం, లింగంపర్తి, అక్టోబర్ 07: ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఈరోజు లింగంపర్తి గ్రామంలో 2.0 నూతన విధానం పై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రముఖ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త 2.0 స్లాబ్ విధానం ద్వారా ఎలక్ట్రికల్ వస్తువులు, నిత్యావసర వస్తువుల పన్ను 28% నుండి 18%కి, 18% నుండి 5%కి తగ్గించబడిన వివరాలను ఎమ్మెల్యే ప్రజలకు వివరించారు. అలాగే, వినియోగదారులకు కలిగే లాభాలు, సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి, వారి అభిప్రాయాలను సేకరించారు. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, 2.0 నూతన విధానం పై ప్రజలు వ్యక్తం చేసిన సంతృప్తి సంతోషంగా ఉందని తెలిపారు.

## హఠాత్తుగా తోడేండ్లపల్లె గ్రామాన్ని ముంచేత్తిన అహెూబిలం మట్టమల్ల చెరువు నీరు......





**చాగలమర్రి , అక్టోబర్ 07(ప్రజాజ్యోతిన్యూస్ )** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం తోడేళ్లపల్లె గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంది. దీనితో గ్రామస్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అహెూబిలం మట్టమల్ల చెరువు వారి చెరువు అలుగు పారడంతో నీరు హఠాత్తుగా గ్రామాన్ని ముంచెత్తింది. దీనితో గ్రామంలోని బీసీ కాలనీ నీట మునగడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. రాత్రి సమయం కావడంతో పాటు మరోవైపు నీటి ఉధృతి అంతకంతకు పెరుగుతుండడంతో గ్రామ సర్పంచ్ గోవిందయ్య వెంటనే రంగంలోకి దిగి కాలని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించాలని సర్పంచ్ గోవిందయ్య కోరడం జరిగినది.

# సచివాలయం నందు ఆర్ ఓ ఆర్ రికార్డులు మాయం.

**శిరివెళ్ల అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** విచారణకు తహసిల్దార్ ఆదేశం శిరివెళ్ల మండల పరిధిలోని కామినేని పల్లె గ్రామ పరిధిలో ఆర్ ఓ ఆర్ రెవెన్యూ రికార్డులు మాయం అయినట్లు తాసిల్దార్ విజయశ్రీ కి మంగళవారం గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. 50 మరియు 51 సర్వే నెంబర్లలోని పొలం యజమానుల వివరాలు భూమి వివరాలకు సంబంధించిన ఆర్ఓఆర్ రికార్డులు మాయం చేశారని ఫిర్యాదు అందడంతో తాసిల్దార్ విజయ శ్రీ డిప్యూటీ తాసిల్దార్ కుమార్ మండల సర్వేయర్ మల్లయ్యకు గ్రామ విఆర్ఓ తదితర అధికారులను విచారణకు ఆదేశించారు. విచారణ నిమిత్తం కామినేనిపల్లె గ్రామంలోని సచివాలయ భవనంలో రెవెన్యూ రికార్డులను పరిశీలించగా అధికారులు నివ్వేరపోయారు. రెండు సర్వే నెంబర్లు కనిపించలేదని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా అసలు విషయం బట్టబయలు అయింది. కేవలం 1 నుండి 51 వరకు సర్వే నెంబర్ల వివరాలు ఉన్న ఆర్ఓఆర్ లో పేజీలు మాయం అయ్యాయని అధికారులు స్పష్టం చేశారు. రెండు సర్వే నెంబర్లు మాత్రమే కనిపించలేదని అనుకుంటే తీరా 1 నుంచి 51 వరకు సర్వే నెంబర్లు గల పేజీలు కనిపించడం లేదని మాయం అయ్యాయని గ్రామస్తులు విస్మయం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఆర్ఓఆర్ రికార్డులు 1 నుండి 51 వరకు రీసర్వే నిమిత్తం విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు అప్పగించినట్లు డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ కుమార్ మరియు మండల సర్వేయర్ మల్లయ్య పేర్కొన్నారు. విలేజ్ సర్వేయర్ షరీఫ్ కు ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే రీ సర్వే పూర్తి చేశారా లేక రికార్డులు ఎక్కడ ఉన్నాయన్నది ఏం చేశారు ఒకవేళ రికార్డులు మొదటి నుంచి లేకపోతే తన పైస్థాయి అధికారులకు షరీఫ్ ఎందుకు సమాచారం ఇవ్వలేకపోయారని కామినేని పల్లె గ్రామస్తులు ప్రశ్నించారు. కామినేని పల్లె గ్రామ పరిధిలోగల 1 నుంచి 51 సర్వే నెంబర్లు రీ సర్వేలో భాగంగా బాధ్యత తీసుకున్న సర్వేయర్ షరీఫ్ ఆ పేజీలు ఎక్కడ ఉన్నాయో ఎలా మాయమయ్యాయో సమాధానం చెప్పాల్సి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఆర్ ఓ ఆర్ రికార్డులు చూడకుండానే సర్వే చేశారా అని రికార్డులు మాయం అయిన సంఘటనపై షరీఫ్ ను సంజయసి కోరి అధికారులు సమాధానం చెప్పాలని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. 200 సంవత్సరాల కు పైగా భారతదేశాన్ని ఏలిన బ్రిటిష్ పాలకులు రెవెన్యూ రికార్డులను సర్వే చేసి భద్రపరిచి మనకు అప్పగించారే గాని వారు ఏనాడు భూములకు సంబంధించిన రికార్డులు మాయం చేయలేదని నేడు ఎలా మాయం అయ్యాయో కనుగొని అందుకు కారణమైన వారిపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు.



## అనంతగిరిలో భారీ వర్షం.



**అనంతగిరి మండలం. అక్టోబర్ 7. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండల కేంద్రంలో మంగళవారం నాడు ఎడతెరపి లేకుండ భారీ వర్షం పడడంతో ప్రధాన రహదారి జలమయమై వాహనాల రాకపోకలకు కొంత అంతరాయం ఏర్పడింది. నిత్యం వర్షాలుకురవడంతో వ్యవసాయ రైతులు కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రతి గ్రామంలో పరిశుభ్రతే ప్రాధాన్యం మరుగుదొడ్ల పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశాలు



**బాపట్ల అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జిల్లాలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాకు మంజూరైన 406 సామాజిక మరుగుదొడ్లలో 217 మాత్రమే పూర్తి చేయడం, 37 ప్రారంభించకపోవడంపై కలెక్టర్ ఆరా తీశారు. ఇంజినీరింగ్ అధికారులు చురుకుగా వ్యవహరించి నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఇంటింటా చెత్త సేకరణ, స్వచ్ఛతా కార్యక్రమాలు గ్రామాలు, పట్టణాలలో యథావిధిగా కొనసాగాలని ఆయన పేర్కొన్నారు. అలాగే 205 గ్రామాలలో జరుగుతున్న స్వామిత్వ సర్వేను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని చెప్పారు. అక్టోబర్ 9న బాపట్లలో ప్రదర్శన, అక్టోబర్ 13న సెమినార్లు, స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ. అనంతరాజు, డిపిఓ ప్రభాకర్తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులు జారీ



**శిరివెళ్ల అక్టోబర్ 07 ప్రజా జ్యోతి న్యూస్** నూతన అధ్యాయానికి నాంది పలికిన ప్రభుత్వం : జి రాజు శిరివెళ్ల : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో రేషన్ కార్డుల స్థానంలో నూతన స్మార్ట్ కార్డులను ఎన్నికల భూథ్ ఇన్చార్జి గిత్తల రాజు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఈ స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం నూతన ఒరవడికి నాంది పలికిందని ఈ స్మార్ట్ కార్డుల వల్ల నిత్యవసర సరుకులు పంపిణీ వేగవంతంగా జరుగుతుం దన్నారు. రోజులు గంటల తరబడి చౌక దుకాణాల వద్ద నిరీక్షించకుండా ఈ స్మార్ట్ రేషన్ కార్డులతో సకాలంలో సేవలు అందించబోతున్నట్లు రాజు తెలియజేశారు. టెక్నాలజీని అందిపుచ్చుకోవడం వాటి ఉపయోగాలలో ప్రజలను భాగస్వాములుగా చేయడంలో తెలుగుదేశం పార్టీని మించిన పార్టీ మరొకటి లేదని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గానీ కేంద్ర ప్రభుత్వం గానీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలకు అందించడంలో శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ, భార్గవ్ రామ్ మరియు జగత్ విఖ్యత్ రెడ్డి ముందంజలో ఉన్నారని గిత్తల రాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూతు ఇన్చార్జీలు కార్యకర్తలు రమేష్ బాలు కిరణ్ ప్రవీణ్ రాజేష్ ఫ్రాన్సిస్. తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలను బేక్తర్ చేసిన తుగ్గలి ఎంపీడీవో పై చర్యలు తీసుకోవాలి

బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి



**ప్రజా జ్యోతి తుగ్గలి** బోయ వాల్మీకి సమితి బి వి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అంజి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అన్ని జిల్లాల్లో కలెక్టర్ తో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం అన్ని ప్రభుత్వ ఆఫీసులో నా అధికారులు చేపడుతుంటే కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలో ఎండిఓ ఆఫీస్ లో ఎండిఓ బిజీగా ఉన్నాను నేను వాల్మీకి జయంతి చేయలేను,నాకు వాల్మీకి జయంతి అని తెలియదు.అంటూ కలెక్టర్ ఆదేశాల్ని నాకు అవసరం లేదని చెప్పేసి బేక్తార్ చేస్తున్నతుగ్గలి ఎండిఓ ని తక్షణమే సస్పెండ్ చేయాలని బివిఎస్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది తుగ్గలి ఎండిఓ ని సస్పెండ్ చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని వారన్నారు ఈ సమావేశంలో బివిఎస్ కర్నూలు జిల్లా కన్వీనర్ రాముడు పత్తికొండ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు మహేందర్ నాయుడు,బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, మాజీ ఎంపీటీసీ వల్లేవెంకటేష్, ఎన్ శేఖర్, చెన్నకేశవ నాయుడు, తుగ్గలి మండల అధ్యక్షుడు వివి నాయుడు, పత్తికొండ మండల అధ్యక్షుడు వీరన్న, మద్దికేర మండల అధ్యక్షుడు మురళి, క్రిష్ణగిరి మండల కార్యదర్శి ఎం ఎస్ నాయుడు, బి వి ఎస్ నాయకులు చక్రాల శీను డివి నాయుడు తదితరులు పాల్గొన్నారు

## అనంతపురం పై 12 పరుగుల తేడాతో గెలిచిన ప్రకాశం జర్నలిస్టులు

విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరిన ప్రకాశం జిల్లా జట్టు



**ప్రకాశం అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** అనంత పురంలోని ఆర్‌డీటీ స్టేడియంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జే ఈ ఎస్ ఏ ఏ పి) ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రకాశం జిల్లా జట్టు అద్భుత ప్రదర్శనతో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. మంగళవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో ప్రకాశం జట్టు అనంతపురం జట్టుతో ఉత్కంఠభరితంగా తలపడింది. టాస్ గెలిచిన ప్రకాశం జట్టు మొదట బ్యాటింగ్ ఎంచుకుని నిర్ణీత 15 ఓవర్లలో 138 పరుగులు సాధించింది. బ్యాట్స్‌మెన్ అద్భుతంగా ఆడుతూ ప్రత్యర్థి బౌలర్లను చిత్తు చేశారు. తదుపరి బరిలోకి దిగిన అనంతపురం జట్టు ధైర్యంగా ఆరంభించినప్పటికీ, ప్రకాశం బౌలర్లు అద్భుత ప్రదర్శనతో పరుగుల ప్రవాహాన్ని అడ్డుకున్నారు. నిర్దిష్ట 15 ఓవర్లలో అనంతపురం జట్టు 126 పరుగులకే పరిమితమైంది. ఫలితంగా 12 పరుగుల తేడాతో ప్రకాశం జిల్లా జట్టు విజయం సాధించింది.మ్యాచ్ ముగిసిన అనంతరం ప్రేక్షకులు ప్రకాశం జట్టు ఆటగాళ్లను అభినందించారు. తమ అద్భుత ఆటతీరుతో జట్టు క్రీడాభిమానుల గుండెల్లో స్థానం సంపాదించింది. ఈ విజయంతో ప్రకాశం జిల్లా జట్టు సెమీఫైనల్‌కు అర్హత సాధించి, రాష్ట్ర స్థాయి టైటిల్ వైపు దూసుకెళ్లింది. ఈ విజయానికి జట్టు కెప్టెన్, బౌలర్లు, బ్యాట్స్‌మెన్ అందరూ సమిష్టిగా కృషి చేశారని నిర్వాహకులు పేర్కొన్నారు. రాబోయే సెమీఫైనల్‌లో మరింత బలంగా ఆడి విజేతగా నిలవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ కు సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం

ఫోర్ జి వల్ల అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారు. సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర



**ప్రజా జ్యోతి పత్తికొండ** అంగన్వాడీలకు జీతాలు పెంచాలని ఫోర్ జి సెల్లుల వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని పత్తికొండ పట్టణంలోని స్థానిక అంగన్వాడి కార్యాలయం ముందు పోషణ పక్వాడ కార్యక్రమంలో హాజరైన ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ కు సిఐటియు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు ప్రాజెక్ట్ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చిట్టెమ్మ, పద్మ, సిఐటియు మండల కార్యదర్శి యం. రవిచంద్ర మాట్లాడుతూ ఫేస్ యాప్ ను రద్దు చేయాలని ఫైవ్ జి ఫోన్ టాబ్ ఇవ్వాలని. బాల సంజీవిని పొజిషన్ ట్రాకర్లో కి ఫేస్ క్యాప్చర్ రద్దు చేయాలని, పనికి తగ్గ వేతనం 26,000 ఇవ్వాలిని సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని.టి ఎ డి ఎ లు వెజిటేబుల్ బిల్లులు నెల నెల సక్రమంగా ఇవ్వాలని. సర్వీస్ క్వాలిఫికేషన్ ఉన్న అంగన్వాడి టీచర్లను ఎలాంటి ఎక్సమ్ మరియు ఏజ్ నిమిత్తం లేకుండా సూపర్వైజర్ గా ప్రమోట్ చేయాలని.పల్లెల్లో నెట్ సౌకర్యం ఉండదు కనుక ప్రధానమంత్రి యోజన పథకం మాకు ఇవ్వకుండా ఏఎన్ఎం లకే అప్పజెప్పాలని కూరగాయల మెన్యూ రేట్లను పెంచాలని.కూటమి ప్రభుత్వం వస్తే జీతాలు పెరుగుతాయని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న ఒకటిన్నర సంవత్సరం అయినా జీతాలు పెరగలేదని పెరిగిన నిత్యవసర ధరల వల్ల చాలీచాలని జీతాలతో అవస్థలు ఎదుర్కొంటున్నామని వెంటనే వేతనాలు పెంచాలని. అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాలకు అర్హులుగా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ అంగన్వాడీల ఇబ్బందులను గుర్తించి మా డిమాండ్లను తీర్చాలని. వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్ష్మీదేవి, రామాంజనమ్మ, సావిత్రిబాయి, కృపావతమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో గా మాణిక్య వైభవతి.

పంచాయతీరాజ్ చట్టానికి – ప్రభుత్వ నిబంధనలకు తూట్లు.

**భీమవరం అక్టోబర్ 7 ప్రజాజ్యోతి ప్రతినిధి** : పశ్చిమగోదావరి జిల్లా, వీరవాసరం మండలం ఎంపీడీవో( మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి )గా కాదూరి మాణిక్య వైభవతి ఉద్యోగ బాధ్యతలను అతి త్వరలోనే చేపట్టనున్నారు.కాగా మాణిక్య వైభవతి ఈవో పిఆర్ డి ( డిప్యూటీ ఎంపీడీవో) గా యలమంచిలి మండలం, పాలకొల్లు మండలల్లో, ఉద్యోగ బాధ్యతలను నిర్వహించి ప్రస్తుతం పోడూరు మండలంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఎంపీడీవో గా ప్రమోషన్ పొందారు.మాణిక్య వైభవతి ఉద్యోగ బాధ్యతలు నిర్వహన సమయంలో పంచాయతీరాజ్ చట్టానికి లోబడి ఎటువంటి అవినీతి కార్యకలాపాలను సహించకుండా, పంచాయతీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా,నిత్యం నీతి నిజాయితీతో ఉంటూ ఆమె పని చేసిన ప్రతి మండలంలో పై స్థాయి అధికారులు దగ్గర్నుంచి పంచాయితీ కార్యదర్శులు వరకు ఆమె పని తీరు పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేయడం విశేషం, మరీ ముఖ్యంగా అటు అధికార పార్టీ ప్రజాప్రతినిధులతోనూ,ఇటు ప్రతిపక్ష పార్టీ ప్రజా ప్రతినిధులతో ఆమె స్నేహభావంతో ఉంటూ తన ఉద్యోగ బాధ్యతలను నిర్వహించడం మరింత ఆనందకరమైన విషయం ఇంతవరకు బాగానే ఉంది.అలాంటి ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలు కలిగిన కానూరి మాణిక్య వైభవతి ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవో గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న పోడూరు మండలంలో ఏదైనా గ్రామంలో ఆమెకు తెలియకుండా పంచాయతీ స్థలం ఆక్రమణకు గురైందా ఆక్రమణకు గురైన ఆ పంచాయతీ స్థలంలో పంచాయతీరాజ్ చట్టానికి, ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఎవరైనా ఒక వ్యక్తి ఏదైనా కట్టడాలను నిర్మించాడా అసలు ఆ నిర్మించిన కట్టడం అతను నివాసము ఉండడానికా లేదా వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించి సంపదను ఆర్జించడానికి నిర్మించాడా అసలు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కట్టడాలు నిర్మిస్తున్నటువంటి వారిపై మొదటి పంచాయతీ నుండి తదనంతరం డిప్యూటీ ఎంపీడీవో, ఆపై ఎంపీడీవో తమ ఉద్యోగ బాధ్యతలకు తిలోదాకలు వదిలి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారా? అసలు ఆ పంచాయతీరాజ్ శాఖ అధికారులకు అక్రమార్కులకు కొమ్ము కాయ వలసిన అవసరం ఏముంది దీనిపై పూర్తయిన సమాచారాన్ని సేకరించిన ఒక మంచి వార్తలు అన్ని వివరాలను ప్రజలకు అర్థమయ్యే వివరంగా వార్తను ప్రచురించే ప్రయత్నం చేస్తాం.


## పట్టణ శివారు ప్రాంతంలో ప్రైవేట్ బస్సు బోల్తా...

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం




**ఎమ్మిగనూరు రూరల్ అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి):** శ్రీనివాస్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుండి ప్రయాణికులతో వస్తూ ఎమ్మిగనూరు శివారు ప్రాంతం బాబా ఫక్రుద్దీన్ దర్గా సమీపంలో అదుపుతప్పి 24 మందితో వస్తున్న బస్సు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో ప్రయాణికులంతా ఊపిరి పీల్చుకున్నారు. పెను ప్రమాదం తప్పిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా శ్రీనివాస్ ట్రావెల్స్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా లేక డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగిందా అన్న వివరాలు తెలియాల్సి ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


## ఘనంగా శ్రీ మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు




**నందవరం మండలం అక్టోబర్ 07 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని మండల కేంద్రమైన నందవరం, మాచాపురం తదితర గ్రామాలలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని జయంతి వేడుకలను మంగళవారం ఆయా గ్రామాల ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. నందవరం తహశీల్దార్ కార్యాలయం తోపాటు స్థానిక విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జై భజరంగ్ దళ్ కార్యాలయంలో, కార్యాలయ అధికారులు, సిబ్బంది, విశ్వహిందూ పరిషత్ నాయకుల ఆధ్వర్యంలో ఆయా కార్యాలయాలలో శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఏర్పాటుచేసి ఆ చిత్రపటానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రమైన నందవరం గ్రామంలోని శ్రీ రామస్వామి దేవాలయంలో గ్రామంలోని హిందువులు, వాల్మీకి సోదరులు ఆధ్వర్యంలో ఉదయం నుండి ఆలయంలోని శ్రీ సీతారాముల వారికి, శ్రీ వాల్మీకి మహర్షికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి నుండి స్వామివారికి నైవేద్యం తీసుకువచ్చి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీ మహర్షి వాల్మీకి చిత్రపటాన్ని ఊరేగింపుగా తీసుకువెళ్లి గ్రామంలోని అన్ని దేవాలయాలకు వెళ్లి కొబ్బరికాయలు కొట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు, ప్రజలు, వాల్మీకి సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తలకు సముచిత స్థానం కల్పించే పార్టీల్లో టిడిపి ప్రప్రథమం







**: రాష్ట్ర మంత్రి, నిమ్మల ఎమ్మెల్యే పితాని**

**అంగరంగ వైభవంగా టిడిపి మండల కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం**

**పోడూరులో తెలుగు తమ్ముళ్లు, పార్టీ జెండాలతో పసుపుమయం**

**పాలకొల్లు, ఆచంట నియోజకవర్గం ఉమ్మడి మండలమైన పోడూరులో జరిగే వేడుకకు అధిక సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు, అభిమానులు**

**జగన్ భూతాన్ని శాశ్వతంగా బంధించాలి**

**ఎన్నికల హామీలను ఏడాది కాలంలోనే నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే**

**పదవులు రాని నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశాలు**

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్ , పోడూరు అక్టోబర్ – 07** : కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించేది తెలుగుదేశం పార్టీ ( టిడిపి) ప్రథమ స్థానంలో ఉంటుందని, నిబద్ధత క్రమశిక్షణ కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, పదవులు దక్కనివారు నిరుత్సాహ పడనవసరము లేదని, ఇప్పటికే నామినేటెడ్ పదవులు అందించడం, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పదవులు పొందే అవకాశం ఉందని నాయకులు కార్యకర్తలు అధైర్య పడకుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు, శాసనసభ హక్కుల పరిరక్షణ కమిటీ చైర్మన్ మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పోడూరులో అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అనుబంధ సంఘాల సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు ఉపాధ్యక్షుడు, కమిటీ సభ్యులను సత్కరించి వారిచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ టిడిపి జనసేన బిజెపి పార్టీల ఐక్యతతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఐదు రూపాయలకే రాష్ట్రంలో సుమారు మూడు లక్షల మందికి అన్న క్యాంటీన్ ద్వారా టిఫిన్ భోజనాన్ని అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. తల్లికి వందనం ప్రతి ఒక్క విద్యార్థికి అందిస్తామంటే జగన్మోహన్ రెడ్డి అవహేళన చేశారని, నాడు భారతి రెడ్డి ఒక్కొక్కరికి రూ.15 వేలు అందిస్తామని చెప్పి ఒక్కరికి అందించి రాష్ట్ర ప్రజలను మోసం చేశారన్నారు. రెట్టింపు చేశామని, మత్స్యకారులకు గత ప్రభుత్వాలు రూ. పదివేలు ఇస్తే దాని రూ.20 వేలు పెంచామని, అన్నం పెట్టే అన్నదాతకు రూ:20 వేలు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అందిస్తున్నామని, చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.25 వేల తో పాటు 200 యూనిట్ల విద్యుత్తు రాయితీ కల్పించి పనిముట్లలో టాక్స్ తగ్గించామని, జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అని చెప్పి మూడు ఇటుకలు కూడా వేయలేదన్నారు. బెట్టింగ్ రాయుడికి పరామర్శ చేసి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఏకైక వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచి పోతారన్నారు. 2024 ఎన్నికల్లో భూతాన్ని సీసాలో పెట్టి బిరడ ముగించామని, దాని శాశ్వతంగా అట్లాగనే ఉంచాలని లేకుంటే 20,30 సంవత్సరాలు అభివృద్ధి వెనక్కి వెళు ...ందన్నారు. ఆ భూతాన్ని భవిష్యత్తులో బయటికి రాకుండా బెంగుళూరులోనే శాశ్వతంగా ఉంచేలా చేయాలన్నారు.మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ నాకు ఆదర్శం, స్ఫూర్తి, మార్గదర్శి అన్నారు. ఆయన రాజకీయ అనుభవంతో అనేక శాఖలో మంత్రిగా చేసి ముఖ్యమంత్రిలకు సైతం సలహా సూచనలు అందించే మహా నాయకుడు అన్నారు. పితాని సత్యనారాయణ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవంలో నేను కూడా పాల్పంచుకోవడం భాగ్యంగా భావిస్తున్నాను అన్నారు. పదవిలో రానివారు నిరుత్సాహ పడవద్దని కష్టపడి పనిచేసే వారికి అవకాశాలు వస్తాయని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే సేవా దృక్పథంతో పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని ప్రజా శ్రీ ఎన్సే తెలుగుదేశం పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆ దిశగా ప్రతి నాయకుడు కార్యకర్త పనిచేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పాలకొల్లు ఏఎంసీ చైర్మన్ కోడి విజయభాస్కర్, లంకలకోడేరు పాలకొల్లు బీసీ చైర్మన్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, పెమ్మేస్తా రా భద్రరాజు, ఆచంట పాలకొల్లు, నియోజవర్గాల మండల గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నెల్లూరు లో గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి

**అక్టోబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** సమీక్షా సమావేశం నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐజి శ్రీ సర్వ శ్రేష్ఠత్రిపాఠి, పాల్గొన్న జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్ల మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు, మరియు ఆ పై స్థాయి పోలీసు అధికారులతో గుంటూరు రేంజ్ గారు, జిల్లా యస్.పి.తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహణ. జిల్లాలో ప్రస్తుత పరిస్థితులు, తీసుకోవాల్సిన చర్యలను ఆరా తీసి, పలు సూచనలు చేసిన చేసిన గుంటూరు రేంజ్ . ప్రాపర్టీ, రౌడీ ఎలెమెంట్స్, గాంజా, మిస్సింగ్ కేసులు, పోక్సో, మహిళలపై జరిగే నేరాల నివారణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశాలు బేసిక్ పోలీసింగ్ అమలు చేయాలని ఆదేశాలు రాత్రి, పగలు డ్రోన్ పెట్రోలింగ్ ముమ్మరంగా చేయాలని ఆదేశాలు. ప్రతి గ్రామంలో కెమెరాల ప్రాముఖ్యత వివరించి, ఏర్పాటు చేసుకొనేలా ప్రోత్సహించి, ఏర్పాటు చేయించాలి. విజబుల్ పోలీసింగ్, విలేజ్ విజిట్ చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలి. గాంబ్లింగ్ ఆడేవారితో పాటు, నిర్వాహకులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలి. సోషల్ మీడియా వేదికలలో ఇష్టానుసారం పోస్టులు పెట్టే వారిపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఏర్పాటు చేశామని, అటువంటి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయం, ప్రాంతాలను విశ్లేషించి,




ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు. జిల్లాలో తీసుకుంటున్న ప్రణాళికలు, ముందస్తు చర్యలు వివరించిన జిల్లా యస్.పి.జిల్లా అధికారులకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించిన గారికి ధన్యవాదాలు తెలిపిన యస్.పి. ఈ సమావేశంలో త్రిపాఠి, జిల్లా యస్.పి. తో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) శ్రీమతి.సౌజన్య, సబ్ డివిజన్, గార్లు, పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి, నీతి, ధర్మం, సత్యం,

**అక్టోబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** కరుణ వంటి విలువలతో కూడిన అత్యద్భుతమైన రామాయణ మహా కావ్యాన్ని ప్రపంచానికి అందించిన మహర్షి వాల్మీకి అని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సర్వమానవాళికి మార్గదర్శకుడైన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత అధికారులు, బిసి సంఘాల నాయకులు జ్యోతిప్రజ్వలన చేసి, వాల్మీకి మహర్షి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ వాల్మీకి జీవిత విశేషాలను క్లుప్తంగా వివరించారు. అనంతరం జేసీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవుని జీవన విధానానికి, ధర్మపాలనకు నిలువెత్తు సాక్షాత్కారం రామాయణమని, 23 వేల శ్లోకాలతో, ఏడు ఖండాలతో రామాయణ పవిత్ర మహాకావ్యాన్ని మనకు అందించిన గొప్ప మహర్షి వాల్మీకి అని కొనియాడారు. వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, సాధారణ మనిషి నుంచి ఒక మహా ఋషిగా ఎదిగి, మనుషులు మహా ఋషులవుతారని నిరూపించిన వాల్మీకి జీవిత చరిత్ర ఒక ఉదాహరణ అని ఆయన అన్నారు. పలు బీసీ సంఘాల నాయకుల విజ్ఞప్తి మేరకు నగరంలో బీసీ భవన్ పూర్తి చేసేందుకు కృషి చేస్తామని, ఈ సమస్య పరిష్కారపై సీఎం సానుకూలంగా ఉన్నారని చెప్పారు. అలాగే నగరంలో వాల్మీకి మహర్షి విగ్రహం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు మొదలైన బీసీ సంఘాల నేతలు సూచించిన పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కేవలం కవి మాత్రమే కాదు, సమాజ పునర్నిర్మాణకారుడు, ఆదర్శమూర్తి అని పేర్కొన్నారు. ఆయన చూపించిన సత్యధర్మ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలో వాల్మీకి విగ్రహం, వాల్మీకి భవనం ఏర్పాటు చేయాలని, బీసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని విన్నవిస్తూ జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఈడీ నిర్మలాదేవి, సెట్నల్ సీఈవో నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ చెంచలబాబు యాదవ్, బీసీ సంక్షేమ సంఘ నాయకులు నల్లబోతుల వెంకటేశ్వర్లు, దేవరాల సుబ్రహ్మణ్యం, బిసి కోటయ్య, జనార్ధన్, కాలేషా, బుధవారపు బాలాజీ, పి ఎల్ రావు, మురళీకృష్ణ, వసతి గృహ సంక్షేమ అధికారులు,పలు బీసీ సంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సర్వోన్నత న్యాయమూర్తిని అవమానించడం, దేశ న్యాయవ్యవస్థను అవమానించినట్టే

– ప్రొద్దుటూరు కాంగ్రెస్ ఇంచార్జ్ ఇర్ఫాన్






**ప్రొద్దుటూరు రిపోర్టర్ డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి న్యూస్ అక్టోబర్ 7** సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ గారిపై బూటు విసిరిన రాకేష్ కిషోర్ ను తక్షణమే చట్టరీత్య చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష డిమాండ్ చేశారు. అత్యున్నత న్యాయస్థానంలోని ఈ దుర్మార్గక చర్య అత్యంత అవమానకరంగా ఉందని, అది సకల ప్రజల న్యాయవ్యవస్థపై అవగాహనను కలిగిస్తోందని ఇర్ఫాన్ భాష పేర్కొన్నారు. సుప్రీంకోర్టు ఆవరణలో ముఖ్య న్యాయ అధికారికి రక్షణ లేక పోయిన సంఘటన దేశం మొత్తానికే సంకేతంగా నిలవొచ్చు. ఈ ఘటన దళితుల వర్గం, ఇతర బలహీన వర్గాల పట్ల ఉన్న అసమానత్వ సమస్యలను మరింత తీవ్రం చేయొదని, రాజ్యాంగంలో కోరిన సమానత్వం అంబేద్కర్ సిద్ధాంతం సరిగ్గా అమలు కావాల్సిన అవసరం ఉన్నట్లు ఆయన హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది అని ఇర్ఫాన్ భాష చెప్పారు. అంతేకాక, సామాజిక భద్రత, కులంతో మతంతో సంబంధించి జరిగే ఇలాంటి దురదృష్టకర సంఘటనలకు అవకాశం ఇవ్వవద్దని, నిర్లక్ష్యానికి వీలు ఇవ్వకూడదని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు వర్గ సమస్యలపై న్యాయవాదులు, పౌర సంఘాలు, ప్రజాసంఘాలు సంకల్పంగా ముందుకు రావాలని ఆయన అభిప్రాయపడ్డారు. రాకేష్ కిషోర్‌ను చట్టరీత్య చర్యలు తీసుకోవాలనీ ఇర్ఫాన్ భాష డిమాండ్ చేశారు.

## పరిశుభ్ర పట్టణం దిశగా బాపట్ల మున్సిపల్ కమిషనర్ విస్తృత పర్యటన



**బాపట్ల అక్టోబర్ 07 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ జి.రఘునాథ్ రెడ్డి మంగళవారం పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించారు. 13వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పురోగతిని సమీక్షించి, 28, 29వ వార్డుల్లో పారిశుధ్య పనితీరును తనిఖీ చేశారు. డ్రైనేజీ పూడికలను సిబ్బంది ద్వారా వెంటనే తొలగించేలా సూచనలు ఇచ్చారు.గృహాల వద్ద తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరు చేసి మాత్రమే సేకరించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు దుకాణాలపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానాలు విధించాలని సూచించారు. ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైతే యజమానులకు నోటీసులు జారీ చేయాలని సంబంధిత విభాగాలకు ఆదేశాలు ఇచ్చారు.తదుపరి జమ్ములపాలెం రోడ్డులోని మునిసిపల్ డంపింగ్ యార్డును, 34వ వార్డు దరివాద కొత్తపాలెం వద్ద బాబ్కాట్ యంత్రంతో జరుగుతున్న రోడ్డు మార్జిన్ పనులను అన్న క్యాంటీన్ పరిసరాలను పరిశీలించారు. ప్రధాన రోడ్ల వెంబడి పరిశుభ్రత కాపాడాలని, మొక్కలను తరచుగా తొలగించాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్స్ సయ్యద్ నజీర్, సిహెచ్ కరుణ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పొలం లోని మట్టి పరీక్ష ల పై రైతులకు అవగాహన కార్యక్రమం



**గోపవరం అక్టోబర్ 7( ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ వెంకటేష్)** గోపవరం మండలం బేతయపల్లె గ్రామ పంచాయతీ లో మండలవ్యవసాయ అధికారి విజయరావు ఆధ్వర్యంలో కడప జిల్లా రైతు వ్యవసాయ శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిణి పద్మజ మట్టి నమూనా లపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో రైతులు మట్టి నమూనాలు జిగ్ జాగ్ పద్ధతి లో.వి. ఆకారం లొ 12-15 సెంటిమీటర్ లోతులో థరుల ను బరికి నమూనాలు సేకరించాలనీ అదేవిదంగా మీ భూమిలో కొన్ని పోషకాలు ఉంటాయి అవి కాకుండా ఎరువులు గా వాడితే పెట్టుబడి తగ్గించుకొని ఆదాయం పెంచుకునే దిశగా ఉంటుంది కాబట్టి ప్రతి రైతు మట్టి నమూనాలను చేపించు కోవాలని ఆమెతెలిపారు ఈకార్యక్రమంలోవ్యసాయవిస్తరణ అధికారి ఓబయ్య, విఏఏ సుప్రియ, పంచాయతీ సర్పంచ్ వెంకటేశ్వర్లు గ్రామ రైతులు పాల్గొన్నారు

## దీపావళి ముందు క్రాకర్ గోడౌన్లపై పోలీసులు దృష్టి కఠిన తనిఖీలు ప్రారంభం



**అన్నవరం అక్టోబర్ 07 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** రానున్న దీపావళి పండుగ సందర్భంగా క్రాకర్ వ్యాపారాలు, గోదాములపై నిఘా కట్టుదిట్టం చేశారు పోలీసులు. ఈ రోజు ఉదయం కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.సూర్య అప్పారావు ఆధ్వర్యంలో అన్నవరం ఎస్ఐలు మరియు సిబ్బంది హోల్సేల్ క్రాకర్ షాపులు, పార్సిల్ సెంటర్లు, కొరియర్ గోడౌన్లను తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా సంబంధిత యజమానులకు ఎటువంటి పేలుడు పదార్థాలను ట్రాన్స్పోర్ట్ చేయరాదని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. పండుగ సమయాల్లో ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నోటీసులు సర్వ్ చేసిన అనంతరం, భద్రతా ప్రమాణాలు పాటించాలంటూ పోలీసు అధికారులు హెచ్చరించారు.

# టిడిపి నాయకులు నూతన ఉత్సాహం

**అట్టహాసంగా టిడిపి మండల కమిటీ ప్రమాణ స్వీకారం**

**అధిక సంఖ్యలో హాజరైన నాయకులు, కార్యకర్తలు**




**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ పోడూరు అక్టోబర్ 7 :** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం టిడిపి మండల కమిటీ అనుబంధ సంఘాల సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవం సందర్భంగా టిడిపి నాయకుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. పార్టీ మండల అధ్యక్షుని పదవికి ఐదుగురు ఉత్సాహం చూపడానికి సమన్వయ కమిటీ ఏక అభిప్రాయం మేరకు ఆలస్యమైన పోడూరుకు చెందిన రుద్రరాజు రమేష్ రాజును మండల అధ్యక్షుడిగా, వద్దిపర్రుకు చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు శీలం శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం పోడూరులో నిర్వహించిన ప్రమాణ స్వీకార మహోత్సవానికి అతిరథ మహారథులు, పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. దీంతో పోడూరులో తెలుగు తమ్ముళ్ల కోలాహలం నాయకులు నూతనత్సాహాన్ని కలిగించింది. ఈ నేపథ్యంలో జిన్నూరుకు చెందిన విభిన్న ప్రతిభావంతుల నరసాపురం పార్లమెంటరీ కార్యదర్శి శంకు సుబ్రహ్మణ్యం ఆ పార్టీ మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజుకు శుభాకాంక్షలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు శంకు సుబ్రహ్మణ్యాన్ని ఆలింగనం చేసుకున్నారు. జడ్పిటిసి మాజీ సభ్యుడు బొక్కా నాగేశ్వరరావు, పలువురు నాయకులు ఉన్నారు.

# జీఎస్టీ 2.0 సంస్కరణల వలన ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెరిగింది,వినియోగదారులు కొనుగోలు దారులు ఎంతో ఆనందంగా ఈ చారిత్రాత్మక నిర్ణయం స్వాగతిస్తున్నారు



**అక్టోబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** విజయలక్ష్మీ గునుకుల-జనసేన నెల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్. నేటి ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని నెల్లూరు కూరగాయల మార్కెట్ నందు జీ.ఎస్.టీ. 2.0 సంస్కరణల పై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మరియు నెల్లూరు ఎ.ఎం.సి. చైర్మన్ మనుబోలు శ్రీధర్ రెడ్డి. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. జీఎస్టీ 2.0తో అన్నింటా రేట్లు తగ్గి సామాన్య ప్రజలకు ఊరట దక్కింది.స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించాము, జీఎస్టీ తగ్గింపుతో ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కేంద్ర ప్రభుత్వం జీ.ఎస్.టీ. 2.0 సంస్కరణల ద్వారా దాదాపు 83 రకాల వస్తువుల ధరలు తగ్గాయి. అందులో పాల ఉత్పత్తులు, హార్డ్‌వేర్, వ్యవసాయ పనిముట్లు, పుస్తకాలు, నిత్యావసరాలు వంటి అన్ని రకాల వస్తువులు తగ్గడంతో పేద, మధ్య తరగతి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. జీఎస్టీ తగ్గడం వల్ల స్థానికంగా వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు, ఆర్థిక మంత్రి సీతారామన్ గారు నిర్ణయాలను రాష్ట్ర మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గార్లు జి.ఎస్.టీ. 2.0 సంస్కరణలను సమర్థించి సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జలదంకి సుధాకర్, ఏ.ఎం.సీ.వైస్ చైర్మన్ రాపూరు శేఖర్, ఏ.ఎం.సీ. డైరెక్టర్లు శివకుమార్, సాయి లక్ష్మణ్, సుధాకర్, బాబు, సురేష్, గునుకుల విజయ లక్ష్మీ, సురేఖ, ప్రసూన, శైలజ ,దాసరి లక్ష్మి అశోక్, మార్కెట్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ మద్యం వైసిపి నాయకుల పునాదుల నుండి పుట్టిందే

> కల్తీ మద్యం తయారు చేయడంలో వైసిపి నాయకులు డిగ్రీ పట్టా పొందారు
>
> మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రజల కోసమే తన భవిష్యత్తు అని పనిచేస్తుంటే ఓర్వలేక కొంతమంది వైసీపీ నాయకులు బురద చల్లే ప్రయత్నాలు మానుకోవాలి
>
> కల్తీ మద్యం తాగి ప్రజలు చనిపోతే .. పోతే పోయారు అని మాజీమంత్రి జోగి రమేష్ చెప్పిన మాటలు ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయింది
>
> దొంగ ఫ్యాక్టరీలు పెట్టి నకిలీ మద్యం దందా చేసింది వైసిపి



**రాయచోటి అక్టోబర్ 07 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** గాజుల ఖాదర్బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు మద్యం దొంగే ఎదుటివారిని దొంగ అనడం వైసీపీ నాయకులకు పెట్టిన విద్య అని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. మంగళవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు చంద్రబాబు నాయుడు మరియు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేస్తున్న మేలు చూసి ఓర్వలేకనే చిల్లర ప్రకటనలు చేయడం వైసిపి నాయకులు మానుకోవాలని హెచ్చరించారు కల్తీ మద్యం యొక్క మొత్తం తతంగం తాడేపల్లి ప్యాలెస్ వద్దే ఉన్నాయని తెలిపారు గత ఐదేళ్లలో కల్తీ మద్యం వల్లే 30 వేల మంది ప్రాణాలు కూడా కోల్పోయారని కల్తీ సారామృతులపై వైసిపి నాయకులు హేళన చేసి మాట్లాడటం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అని చెప్పారు నేడు కల్తీ మద్యంపై మాట్లాడటం వైసిపి నాయకులకు సిగ్గుచేటు అని చెప్పారు కల్తీ సారా నిందితులకు చంద్రబాబు నాయుడు గారు కఠినంగానే శిక్షించేందుకు అధికారులకు ఆదేశాలు కూడా జారీ చేశారని తెలిపారు గత ప్రభుత్వంలో కొత్త కొత్త నకిలీ బ్రాండ్లతో ప్రపంచంలోనే ఎవరు వినని పేర్లతో మద్యం ప్రియుల ప్రాణాలను వారి జీవితాలతో ఆడుకున్నది వైసిపి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు ?గత వైసిపి ప్రభుత్వంలో కల్తీ మద్యం వల్ల చనిపోతే నిందితులను కాపాడేందుకు ప్రయత్నించ లేదా అని ప్రశ్నించారు కల్తీ మద్యం బాధితుల పట్ల జోగి రమేష్ అహంకారంగా మాట్లాడారని అప్పట్లో చనిపోతేపోనీ పోతే పోయారు ఇంకా ఏడుస్తారు ఎందుకని జోగి రమేష్ అన్న మాటలు ఇప్పటికే అందరి నోట వినిపిస్తున్నాయి అన్నారు వైసిపి ఐదేళ్ల పరిపాలనలో మీరేం చేశారు మర్చిపోయి ఆరోపణలు చేయడం సబబు కాదు సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు ఎటువంటి ప్రమేయాలు లేకున్నా కూడా కల్లి బుల్లి కథలుగా అల్లి వైసిపి నాయకులు బురద చల్లడం మానుకోవాలని హితవు పలికారు చంద్రబాబు నాయుడు గారి పరిపాలన క్రమశిక్షణ కలిగిన పరిపాలన అని ప్రజలలో తెలుగుదేశం ప్రభుత్వంపై ఆదరణ ఎక్కువైనందువల్ల దిక్కు తోచని పరిస్థితులలో మతిభ్రమించి అందరిపై బురద చెల్లడం మంచిది కాదని తెలియపరిచారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల రూరల్ అధ్యక్షులు మురికినాటి సుబ్బారెడ్డి శివారెడ్డి జయరామిరెడ్డి రోఫా తదితరులు పాల్గొన్నారు

# ..మా గ్రామంలో మాకు రేషన్ బియ్యం పంపిణీ చేయించండి మేడమ్...

**..సమస్యగా మారిన... స్మార్ట్ రేషన్ కార్డు ...?**

**..స్మార్ట్ కార్డులో అడ్రసు ఒక చోట ... రేషన్ పంపిణీ మరో చోట...!**

**.. స్మార్ట్ కార్డుతో తికమకపడుతున్న ప్రజలు...?**



సీతారామపురం అక్టోబర్ 07(ప్రజా జ్యోతి న్యూస్) తమకు గతంలో ఇస్తున్న రేషన్ దుకాణాలలోనే ఎప్పటిలాగే రేషన్ సరుకులు అందించాలని సీతారామపురం మండలంలోని పబ్బులేటిపల్లి గ్రామానికి చెందిన సుమార 90 మంది రేషన్కార్డుల లబ్దిదారులు మంగళవారం తహసిల్దార్ ఆఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గతంలో తమ గ్రామంలోని రేషన్ సరుకులను రేషన్ షాపులలో తీసుకునే వాళ్ళమని స్మార్టు కార్డు పంపీణి జరిగినప్పటి నుండి తవ రేషన్ కోటాను పక్క పంచాయితీలోని రేషన్ షాపుకు బదలీ కావడం తీవ్రఇబ్బందులకు గురౌతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో సుమారు 4 కిలోమీటర్ల దూర నుండి రేషన్ సరుకులు తీసుకొని రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్త చేశారు. స్మార్టు రేషన్కార్డులలో చిరునామా పబ్బులేటిపల్లి గ్రామంపై ఉన్నప్పటికి రేషన్ సరుకులు మాత్ర పక్క పంచాయితీలోని రేషన్ దుకాణాలకు అప్పగించడం తీవ్ర నిరాశకు లోనైయ్యామని అన్నారు. గత నెలలో కూడా పక్క పంచాయతీలోని రేషన్ డీలర్ వద్దకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకున్నామని కొందరు వెళ్ళలేక రేషన్ సరుకులను వదిలి వేసుకునే పరిస్థితి వచ్చిందని వారు తెలిపారు. ఈవిషయమై తహసిల్దార్ షేక్, ఫజిహాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దారు మాట్లాడుతూ సీతారామపురం మండల లో సుమారు 7 రేషన్షప్పులకు పది శాతం మేర రేషన్ కోటా అదనంగా పంపించాలని జిల్లా అధికారులను కోరినట్లు తెలిపారు. పబ్బులేటిపల్లి గ్రామస్తులకు ఆగ్రామంలోనే రేషన్ సరుకులు అందేలా చర్యలు చేపడతామని అన్నారు.

## పొలం లోని మట్టి పరీక్ష ల పై రైతులకు అవగాహన కార్యక్రమం



**గోపవరం అక్టోబర్ 7( ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ వెంకటేష్)** గోపవరం మండలం బేతయపల్లె గ్రామ పంచాయతీ లో మండలవ్యవసాయ అధికారి విజయరావు ఆధ్వర్యంలో కడప జిల్లా రైతు వ్యవసాయ శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారిణి పద్మజ మట్టి నమూనాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో రైతులు మట్టి నమూనాలు జిగ్ జాగ్ పద్ధతి లో.వి. ఆకారం లొ 12-15 సెంటిమీటర్ లోతులో థరుల ను బరికి నమూనాలు సేకరించాలనీ అదేవిదంగా మీ భూమిలో కొన్ని పోషకాలు ఉంటాయి అవి కాకుండా ఎరువులు గా వాడితే పెట్టుబడి తగ్గించుకొని ఆదాయం పెంచుకునే దిశగా ఉంటుంది కాబట్టి ప్రతి రైతు మట్టి నమూనాలను చేపించు కోవాలని ఆమెతెలిపారు ఈకార్యక్రమంలోవ్యసాయవిస్తరణ అధికారి ఓబయ్య, విఏఏ సుప్రియ, పంచాయతీ సర్పంచ్ వెంకటేశ్వర్లు గ్రామ రైతులు పాల్గొన్నారు

## కరేడు గ్రామ రైతులతో కలెక్టర్



**అక్టోబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ హిమాన్శు శుక్లా సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ హిమ వంశీతో కలిసి కరేడ్ వద్ద నిర్మితమవుతున్న ఇండోసోల్ పరిశ్రమకు సంబంధించి భూములు ఇచ్చిన రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పరపాలెం, రామకృష్ణాపురం, ఉలవపాడు, చేవూరు,రావూరు,కరేడు పలువురు రైతులతో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పై అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి అందరికీ న్యాయం జరుగే విదంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి నేగోసియేషన్ కమిటీ ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ఎంత మేర నగదు చెల్లించవలసిందో చర్చించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ శేఖర్, శివకుమార్, పలువురు రైతులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి నెల్లూరు నగర నియోజకవర్గ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులతో వర్క్ షాప్ నిర్వహించిన పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ..




**అక్టోబర్ 7 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** పార్టీ బలోపేతమే లక్ష్యంగా అనుబంధ సంఘాలు పనిచేయాలని నేతలకు దిశా నిర్దేశం పార్టీ కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేసి.. పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచన నెల్లూరు రాంజీ నగర్ ఆఫీస్ లో వైస్సార్సీపీ నగర నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులతోలి వైస్సార్సీపీ సిటీ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు వర్క్ షాప్ నిర్వహించారు. ఆయా అనుబంధ సంఘాల అధ్యక్షులు డివిజన్ ఇంచార్జ్ లను సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గస్థాయిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. అలాగే పార్టీ కార్యక్రమాల పట్ల ఆకర్షితులై ఉత్సాహంగా ఉన్న వారిని ఎంపిక చేసి పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డి గారిని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గారు వారికి తెలియజేశారు.

## దళితుల ఇళ్లల్లో వెలుగు నింపిన

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆదేశం మేరకు**

**తక్షణమే నూతన ట్రాన్స్ఫారం ఏర్పాటు**

**యువ నాయకులు దీన్నేపాటి గజేంద్ర రెడ్డి**



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 7 , (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి దీన్నెపాడు గ్రామం లో బెస్తపల్లి హరిజనవాడలో విద్యుత్తు లేక , మూడు రోజులు గా విద్యుత్తు ట్రాన్స్ఫారం కాలిపోవడంతో దోమలతో, ప్రజలు తీవ్ర ,ఇబ్బందులు పడుతుంటే ప్రత్యేక చొరవ తీసుకొని నూతన ట్రాన్స్ఫారాన్ని తీసుకొని వచ్చి , దళితుల ఇళ్లల్లో వెలుగును నింపిన వైఎస్ఆర్సిపి యువ నాయకులు గజేంద్ర రెడ్డికి దళితుల చిరునవ్వుతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా యువ నాయకులకు గజేంద్ర రెడ్డి మాట్లాడుతూ మా నాయకులు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి లకు దళితులు అంటే ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని , దళితుల సమస్య మా సమస్యగా భావించి, దగ్గరుండి నూతన ట్రాన్స్ఫారానీ బిగిస్తూ , భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోనంపేట మాజీ సర్పంచ్ కొండ ప్రసాద్ రెడ్డి, రవీంద్ర, అంజి, రాంబాబు, వాసు, ఓబులేసు, మోహన్ బాబు, నాగరాజా, చిన్న పేరయ్య, రామచంద్ర, బాబు, రఘురామ, ఈశ్వరయ్య, రెడ్డయ్య, ఆంధ్రప్రదేశ్, రమేష్ , కార్తీక్, విద్యుత్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com